అనుదినం... జనస్వరం
మెదక్-సిద్దిపేట-సంగారెడ్డి
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు జన్మదినం సందర్భంగా

ప్రత్యేక సంచిక



12 పేజీలు | శనివారం 3 జూన్ 2023 | www.navatelangana.com



నవతెలంగాణ

నూతన జిల్లాతో నవశకం

- అభివృద్ధిలో దూసుకుపోతున్న సిద్దిపేట జిల్లా
- మంత్రి హరీశ్‌రావు కృషితో ప్రత్యేక గుర్తింపు





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రం అవతరిస్తే సిద్దిపేట జిల్లా ఆవిర్భవిస్తుందని గౌరవ కేసీఆర్ పదేపదే ప్రస్తావించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వారు అన్నట్లుగానే నాలుగు దశాబ్దాల కలను సాకారం చేస్తూ సిద్దిపేట జిల్లాను ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నారు. వ్యయప్రయాసలతో సంగారెడ్డికి పోయివచ్చే బాధల నుండి ఈ ప్రాంత ప్రజలకు ఉపశమనం కలిగించారు. జిల్లాతో పాటు గజ్వేల్, హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలు, కొత్త గ్రామాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. పాలనాపరమైన సంస్కరణలతో ప్రజాప్రయోజనాలకు మరింత ఊతమిచ్చినట్లయ్యింది. ఇంతటి సువిశాలమైన కలెక్టరేట్ కాంప్లెక్స్‌తోపాటు పక్కనే పోలీస్ కమిషనరేట్ హోదాతో అద్భుతమైన భవనాన్ని నిర్మించుకున్నామంటే కేవలం జిల్లా ఏర్పాటుతోనే సాధ్యమైందనే విషయాన్ని గర్వంగా చెప్పుకోవాల్సిన అవసరం ఉంది. నాడు గంటల కొద్దీ ప్రయాణం చేసి సంగారెడ్డికి రాకపోకలు చేసినవాళ్లు నేడు నిమిషాల వ్యవధిలోనే అన్ని కార్యాలయాలకు చేరువ కావడమనేది మనం సాధించుకున్న గొప్ప విజయం.

తొమ్మిదేళ్లలో పదింతల ఫలితం

అన్నం మెతుకులు పండించే అన్నదాతల ఆత్మహత్యలతో తల్లడిల్లిన నేల ఇది. ఎండిపోయిన బావులు, బోర్లతో వ్యవసాయం చేయలేని దుర్భిక్షమైన రోజులను మనమంతా కళ్లారా చూశాం. కాలిపోయిన మోటార్లు, పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేయించడంతోనే రైతుల సమయమంతా వృధా అయ్యే పరిస్థితి ఉండేది. ఆనాటి పాలకులు తెలంగాణలో వ్యవసాయం చేయడమంటే దండగ అంటూ చిత్రీకరించారు. అదే తెలంగాణ నేడు సగం దేశానికి అన్నం పెడుతుందని కలలో కూడా ఊహించి ఉండం. వ్యవసాయం ద ం డ గ

కాదు పండగ అని ప్రతీరైతు కళ్లలో సంతోషాన్ని నింపుతున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వమే కావడం గర్వకారణం. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టు కాళేశ్వరంతో గోదావరి జలాలను మన సిద్దిపేట జిల్లాలోని గ్రామగ్రామాన పారించుకోవడం జరుగుతుంది. మిషన్ కాకతీయతో చెరువుల అభివృద్ధి సాధ్యమైంది. ఒక్క పంటకు కూడా అనువుగా లేని భూముల్లో రెండు పంటలను పండిస్తున్న పరిస్థితి మన జిల్లాలో సాధ్యమైంది. ఒక్కటే ఉదాహారణతో వ్యవసాయ రంగంలో మన జిల్లా రైతులు సాధించిన ప్రగతిని మీ దృష్టికి తీసుకురావడం నాకు చాలా గర్వంగా ఉంది. తెలంగాణ రాకముందు 2013వ సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 79 వేల 539 మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండించగా.. 2022వ సంవత్సరంలో 7లక్షల 54వేల 726 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. ఆనాడు ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో కేవలం 104 కోట్ల రూపాయలను జమ చేయగా ప్రస్తుతం 15వందల 26కోట్ల రూపాయలను రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రభుత్వం చెల్లించింది. ఇటు పంట దిగుబడిలో, అటు రైతుల ఆదాయంలో పదింతల ప్రగతిని సాధించామని చెప్పడం చారిత్రాత్మకమైన విజయంగా చెప్పుకోవాలి. రైతులకు పెట్టుబడి సాయం క్రింద ఇప్పటి వరకు 27 వందల 56 కోట్ల రూపాయలను నేరుగా వారి ఖాతాల్లో జమచేసి రైతుబంధుగా ఈ ప్రభుత్వం మాట నిలబెట్టుకుంటున్నది. నాడు రైతు మరణిస్తే వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉండేది. కానీ నేడు రైతుకుటుంబాలకు భరోసా కల్పించడానికి రైతుభీమా పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం నిరాటంకంగా అమలు చేస్తున్నది. జిల్లాలో ఇప్పటికే 4వేల 475 రైతు కుటుంబాలకు 223కోట్ల 75లక్షల రూపాయలను అందజేయడం జరిగింది. ప్రభుత్వానికి ఆర్థికభారం ఉన్నప్పటికీ, కరోనా వంటి కష్టాలతో ఆదాయం కోల్పోయినప్పటికీ ఏనాడు కూడా రైతులను నిర్లక్ష్యం చేయలేదనే విషయాన్ని గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మరొక్క విషయాన్ని కూడా ఇక్కడ ప్రస్తావించుకోవాలి. ఆంధ్రా ప్రాంతంలోనే కనిపించే ఆయిల్‌పామ్ తోటలను నేడు మనం ఊరూరా సాగు చేస్తున్నాం. మన జిల్లాలో నిర్మించిన రిజర్వాయర్లు, పెరిగిన భూగర్భ జలాల వల్లే ఆయిల్‌పామ్ సాగుకు అనుకూల వాతావరణం ఏర్పడింది. 50వేల ఎకరాల లక్ష్యంగా మొదలై ప్రస్తుతం దాదాపు 9వేల ఎకరాలకు చేరడం సంతోషించదగిన విషయం. ఆయిల్‌పామ్ సాగును

ప్రోత్సహించడానికి నంగునూరు మండలం నర్మెటలో 300కోట్ల రూపాయలతో ఫ్యాక్టరీని కూడా నిర్మించుకోవడం జరుగుతోంది.

గోదారి గలగలలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు మన జిల్లాలో ఒక్క నీటిపారుదల ప్రాజెక్టు కూడా లేదు. చెరువులు అధ్వానంగా కనిపించేవి. వాగులు, చెక్‌డ్యాములను పట్టించుకున్నవాళ్లే లేరు. నేడు సీన్ రివర్స్ అయ్యింది. గ్రామగ్రామాన గోదావరి గలగలలు పరవళ్లు తొక్కుతున్నాయి. కనీవిని ఎరుగని రీతిలో రంగనాయకసాగర్, శ్రీ కొమురవెల్లి మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, గౌరవెల్లి రిజర్వాయర్లను అద్భుతంగా నిర్మించుకోవడం జరిగింది. మిషన్ కాకతీయ ద్వారా 2వేల131 చెరువులను అభివృద్ధి చేసుకొని గోదావరి జలాలతో నింపుకోవడం జరుగుతోంది. ఆనాడు వానాకాలంలో కూడా గుక్కెడు నీటికి కటకట ఎదుర్కొన్న ప్రాంతాల్లో నేడు మండుటెండల్లో మత్తళ్లు దుంకుతున్నాయంటే అతిశయోక్తి కాదనే విషయాన్ని ప్రతీఒక్కరూ అర్థం చేసుకోవాలి.

తాగునీటి తంటాలకు స్వస్తి

ఒకప్పుడు తాగునీటి సరఫరానే పెద్ద సమస్యగా ఉండేది. ఆందోళనలు, రాస్తారోకోలతో నిత్యం గ్రామాల్లో తాగునీటి పోరాటాలు జరిగిన పరిస్థితిని కళ్లారా చూశాం. ఎన్నికల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించే హామీలే ఎక్కువగా వినిపించేవి. కానీ తెలంగాణ రాష్ట్రం సాకారమయ్యాక దేశంలో తాగునీటి కష్టాలను సంపూర్ణంగా అధిగమించిన తొలి రాష్ట్రంగా మన తెలంగాణ నిలవడం గర్వపడాల్సిన విషయం. 2014 సంవత్సరానికి ముందు సిద్దిపేట జిల్లాలో కేవలం 4వేల 400 నల్లా కనెక్షన్లు ఉండగా.. మిషన్ భగీరథ ద్వారా నేడు 2లక్షల 18వేల నల్లా కనెక్షన్లు ఇచ్చి ఇంటింటికీ స్వచ్ఛమైన మంచినీటిని సరఫరా చేయడం జరుగుతున్నది. త్వరలోనే మల్లన్నసాగర్ నుండి సిద్దిపేట జిల్లా మొత్తానికి శుద్ధమైన గోదావరి జలాలను మంచినీటిగా అందించడానికి వాటర్ రింగ్ మెయిన్‌ను యుద్ధప్రాతిపదికన నిర్మిస్తున్నారు.

కులవృత్తులకు ఆపన్నహస్తం

సమైక్యపాలనలో కులవృత్తులు నిరాదరణకు గురై వాటిపై ఆ ధా ర ప డి న

వారంతా వలసలు పోయిన పరిస్థితి ఉండేది. నేడు కులవృత్తులను ప్రోత్సహించి వారు స్వయం సమృద్ధి సాధించేలా అనేక పథకాలను ఈ ప్రభుత్వం చేపట్టింది. గొల్లకుర్మలకు ప్రభుత్వ సబ్సిడీతో ఇప్పటికే 15వేల 720 మందికి గొర్రెలను పంపిణీ చేయగా.. రెండో విడతలో మరో 17వేల మందికి లబ్ది చేకూర్చడానికి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది. జిల్లాలోని 3వేల 7వందల 11 మంది మత్స్యకారులకు సబ్సిడీతో ద్విచక్ర వాహనాలు, చేపల అమ్మకం యూనిట్లను అందించడం జరిగింది. 243 మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలలో 18వేల 500 మంది నమోదై ఉండగా ప్రస్తుతం కొత్తగా మరో 12 వేల మందికి సభ్యులుగా అవకాశం కల్పించడం జరిగింది.

నిరుపేదలకు కడుపు నిండా అన్నం

నిరుపేద ప్రజలకు కడుపు నిండా అన్నం పెట్టాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వాలు విధించిన పరిమితులను తెలంగాణ ప్రభుత్వం ఎత్తివేసింది. కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి 6 కిలోల చొప్పున రేషన్ బియ్యాన్ని అందజేయడం జరుగుతున్నది. రాష్ట్రం ఏర్పాటయ్యే నాటికి మన జిల్లాలో 1లక్షా 118 రేషన్ కార్డుల ద్వారా ప్రతీనెల 35వేల 724 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయగా.. నేడు 2లక్షల 87వేల 841 రేషన్ కార్డుల ద్వారా 69వేల 225 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పేదలకు పంపిణీ చేస్తున్నాము. కరోనా కష్టకాలంలోనూ ఒక్కొక్కరికి ఉచితంగా 10 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేసి ప్రభుత్వం అండగా నిలబడింది. రాష్ట్రంపై ఆర్థిక భారం పడినప్పటికీ ఒక రేషన్‌కార్డుకు 15వందల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించి పేదల కష్టాలను తీర్చడానికి తోడుగా నిలిచిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది తెలంగాణ ప్రభుత్వమే.

మార్కెటింగ్ వసతుల్లో మేటి

పంటలు పండించడంలోనే కాదు. ఆ పంట దిగుబడులను విక్రయించడంలోనూ మార్కెటింగ్ వ్యవస్థను పటిష్టంగా తీర్చిదిద్దడంలో మనం ముందున్నాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి మన జిల్లాలో కేవలం 41వేల 650 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 34 గోదాములు మాత్రమే ఉండేవి. ప్రస్తుతం ఒక లక్ష 5వేల మెటిక్ర్ టన్నుల సామర్థ్యంతో కొత్తగా 26 గోదాములను నిర్మించుకోవడం జరిగింది. సిద్దిపేటలో మాడల్ రైతు బజార్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, గజ్వేల్‌లో అద్భుతమైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లను ఏ ర్పా టు

చేసుకున్నాం. దుబ్బాక, చేర్యాల, హుస్నాబాద్ పట్టణాల్లోనూ రైతు బజార్ల నిర్మాణం జరుగుతోంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో 25కోట్ల రూపాయల నిధులతో మరో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి ఇటీవలే భూమిపూజ చేయడం జరిగింది.

ఉపాధికి ఊతం

పరిశ్రమలను ఏర్పాటు చేసి తద్వారా ఉపాధి అవకాశాలను పెంచడంలోనూ దూరదృష్టితో అలోచించడం జరిగింది. ఆ ఫలితంగానే జిల్లాలో 665 కోట్ల రూపాయలతో 20 భారీ పరిశ్రమలు, 92 కోట్లతో 13 మధ్యతరహా పరిశ్రమలు, 259 కోట్ల రూపాయలతో 631 చిన్నతరహా మరియు కుటీర పరిశ్రమలను స్థాపించి దాదాపు 23వేల మందికి ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం పోషించిన పాత్ర అనిర్వచనీయమైనది. సిద్దిపేటలోని పారిశ్రామికవాడలో ఆటోనగర్ నిర్మాణం చేపట్టి 400 మంది మెకానిక్‌లకు స్థలాలను అందజేయడం జరుగుతున్నది. స్థానిక యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా అతి త్వరలోనే సిద్దిపేట లో 52 కోట్ల రూపాయలతో నిర్మించిన ఐటీ టవర్‌ను ప్రారంభించుకొని సాఫ్ట్ వేర్ రంగంలోనూ ఉపాధి అవకాశాలను కల్పించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

సొంతింటికి కొండంత అండ

నాడు పేదల ఇంటి నిర్మాణం కొరకు ప్రభుత్వాలు నామమాత్రంగా సాయం చేసి చేతులు దులుపుకునే పరిస్థితిని ప్రత్యక్షంగా చూశాము. కానీ నేడు పేదవాళ్ల సొంతింటి కలను నిజం చేసిన ప్రభుత్వాన్ని చూస్తున్నాం. మన జిల్లాలో ఇప్పటి వరకు 802కోట్ల రూపాయల వ్యయంతో 15వేల 929 ఇండ్లు మంజూరు కాగా 10వేల 122 ఇళ్లను నిర్మించి అర్హులైన లబ్దిదారులకు అందించడం జరిగింది. త్వరలోనే గృహలక్ష్మీ పథకం ద్వారా సొంతింటి నిర్మాణం కోసం 3లక్షల రూపాయల సహాయాన్ని ప్రభుత్వం తరపున నిరుపేదలకు అందించడానికి సిద్ధంగా ఉన్నాము.

కన్నీటి పల్లెల్లో కాంతిరేఖలు

సమైక్యపాలనలో తెలంగాణ పల్లెలు కన్నీరు పెడుతున్నాయని ఈ ప్రాంత కవులు పాటల రూపంలో కళ్లకు కట్టి చూపించారు. కనీస సౌకర్యాలకు దూరంగా సమస్యలకు చిరునామాలుగా ఆనాడు పల్లెలు దుర్భర పరిస్థితుల్లో ఉండేవి. స్వరాష్ట్రం సిద్ధించిన వెంటనే పల్లెలకు పట్టిన దరిద్ర్యాన్ని వదిలించేలా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పల్లె ప్రగతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కన్నీళ్లు పెట్టిన పల్లెలు నేడు కళకళలాడుతున్నాయి. జిల్లాలోని 499 గ్రామాలకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ర్యాంకుల్లో అగ్రస్థానం దక్కింది. జాతీయ స్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్‌తో మన పల్లెలన్నీ ఆదర్శంగా నిలిచాయి.






జన హృదయనేత గౌ॥ శ్రీ తన్నీరు హరీష్ రావు (హరిషన్న) రాష్ట్ర ఆర్థిక,
ఆరోగ్య శాఖా మాత్యులు గారికి జన్మదిన శుభాకాంక్షలు
కేసీఆర్ గారి ఆశయాలకు అనుగుణంగా
రాష్ట్ర సాధనలో ముఖ్యపాత్ర పోషించి రాష్ట్ర
అభ్యున్నతికి కృషిచేస్తున్న
ఆర్థిక మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి
శ్రీ తన్నీరు హరీష్ రావు అన్న గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
మీరు మునుముందు మరెన్నో జన్మదిన
వేడుకలు జరుపుకోవాలని
మనసార కోరుకుంటూ..
మీ.
TRS
TRS
వంటేరు ప్రతాప్‌రెడ్డి
బీఆర్ఎస్ సీనియర్ నాయకులు
తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్
గజ్వేల్, సిద్దిపేట జిల్లా.

అభివృద్ధిలో దూకుడు

- అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న సంగారెడ్డి జిల్లా
- క్రీడాప్రాంగణాలు, వైకుంఠధామాల ఏర్పాటు
- ట్రిబుల్‌ఆర్‌ నిర్మాణంతో మరింత అభివృద్ధి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన అనంతరం సంగారెడ్డి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది. తెలంగాణ ఏర్పడే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉండేది. రాష్ట్ర ఏర్పాటుకు ముందు రెండేళ్లలో జిఎస్డీపి వార్షిక వృద్ధి రేటు 12 శాతం మాత్రమే. ఇది జాతీయ వృద్ధి రేటు అయిన 13.4 శాతం కంటే తక్కువ. రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పటుతరమైన ఆర్థిక క్రమశిక్షణతో, పటిష్టమైన కార్యాచరణ చేపట్టడం వల్ల జిఎస్డీపి క్రమేణా పెరుగుతూ వచ్చింది. 2014-15 నుంచి 2019-20 వరకు రాష్ట్ర వార్షిక జిఎస్డీపి వృద్ధి రేటు 13.2 శాతానికి పెరిగింది. ఇదే సమయంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 10.2 శాతానికి తగ్గింది. కరోనా వల్ల ఏర్పడిన సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేసింది. ఈ సంక్షోభం నుంచి తెలంగాణ ఆర్థిక వ్యవస్థ అనతికాలంలోనే బయటపడి, సుస్థిరంగా ముందుకు సాగుతున్నది. 2017-18 నుంచి 2021-22 సంవత్సరాల మధ్యన దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ అత్యధిక తలసరి ఆదాయం వృద్ధి రేటు 11.8 శాతం నమోదు చేసి రికార్డు సృష్టించింది. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం తెలంగాణ అని నీతి ఆయోగ్ నివేదికలో పేర్కొన్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ప్రతీ సంవత్సరం రాష్ట్ర జిఎస్డీపి (%+హా%) వృద్ధి రేటు, దేశ వృద్ధి రేటు కంటే ఎక్కువ నమోదు అవుతుంది. 2014-15 సంవత్సరంలో దేశ జిడిపిలో రాష్ట్ర వాటా 4.1 శాతం ఉండగా, 2020-21 నాటికి 4.9 శాతానికి పెరిగింది. దేశ జనాభాలో కేవలం 2.9 శాతం మాత్రమే తెలంగాణలో ఉండగా, దేశ జిడిపిలో తెలంగాణ భాగస్వామ్యం 4.9 శాతం కావడం మనందరికీ గర్వకారణం. రాష్ట్రం సాధించిన ఆర్థికవృద్ధికి మరో కొలమానం తలసరి ఆదాయం 2013-14 సంవత్సరంలో 1,33,536 రూపాయలు జిల్లా తలసరి ఆదాయం ఉండగా 2020-21లో 2,49,091 రూపాయలు ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు పదేండ్లలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధాల రంగాలకు అప్పటి ప్రభుత్వాలు కేవలం 7,994 కోట్ల నిధులు ఖర్చు చేయగా, రాష్ట్రం ఆవిర్భవించినప్పటినుంచి 2023 జనవరి వరకు తెలంగాణ ప్రభుత్వం 1 లక్షా 91 వేల 612 కోట్ల రూపాయలు. అంటే 20 రెట్లు నిధులు అధికంగా ఖర్చు చేసింది. నిలువెల్లా రైతు స్వభావాన్ని నింపుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి. కేసీఆర్ గారి పాలనలో రైతుల కళ్లల్లో దీనత్వం తొలిగి, ధీరత్వం తొణికిసలాడుతున్నది. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రైతు బంధు, రైతు బీమా, వ్యవసాయానికి 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్తు, రైతురుణమాఫీ, చెరువుల పునరుద్ధరణ, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడం, భారీ ప్రాజెక్టుల నిర్మాణం, సకాలంలో ఎరువులు, విత్తనాల పంపిణీ, కల్తీ విత్తనాల నియంత్రణ, వ్యవసాయ విస్తరణాధికారుల నియామకం, రైతు వేదికలు, పంట కల్లాల నిర్మాణం, రైతు బంధు సమితుల ఏర్పాటు.. ఒకటా.. రెండా.. లెక్కకు మించిన అద్భుతమైన పథకాలను, సంస్కరణలను అమలులోకి తీసుకొచ్చారు. దుక్కి దున్నింది మొదలుకొని పండిన ప్రతిగింజా కొనుగోలు చేసేదాకా అడుగడుగునా రైతన్నకు కొండంత అండగా ప్రభుత్వాన్ని నిలిపారు. రైతన్నలకు చార్జీలు లేకుండా కరెంటును, పన్నులు లేకుండా సాగునీటినీ అందిస్తున్న ఒకే ఒక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం. 2014-15లో జిల్లాలో మొత్తం పంట సాగు విస్తీర్ణం 6 లక్షల ఎకరాలు కాగా, తెలంగాణ ప్రభుత్వం తీసుకొన్న వ్యవసాయ అభివృద్ధి చర్యల వల్ల సాగు విస్తీర్ణం 2022-23 నాటికి 8 లక్షల ఎకరాలకు చేరుకున్నది. జిల్లాలో వరి ఉత్పత్తి మూడు రెట్లు పెరిగింది.

రైతుబంధు

గౌరవ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారి ఆలోచనల వెలుగులో ఆవిష్కృతమైన "రైతుబంధు పథకం ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందింది. ఒకప్పుడు రుణాల ఊబిలో చిక్కి ఆత్మహత్యలకు ఒడిగట్టిన రైతుల హృదయాల్లో ఆశాదీపాలను వెలిగించింది. భరోసాను నింపింది. 'వారి కన్నీరు తుడిచి కడగండ్లు తీర్చింది. డబ్బులు తమ ఖాతాల్లో జమ అయినట్టు తెలియజేస్తూ ఫోన్ కు మెసేజ్ రాగానే వచ్చే టింగు టింగు శబ్దం వినగానే రైతుల ముఖాలు ప్రకాశిస్తున్నాయి. జిల్లాలో రైతు బంధు పథకం క్రింద పది విడతలలో 3 లక్షల 24 వేల మంది రైతుల ఖాతాలలో 3,272 కోట్ల రూపాయలు జమ చేసాం.

రైతు బీమా పథకం రైతుల కుటుంబాలకు ఎనలేని ధీమానిస్తున్నది. విధివశాత్తూ ఏ రైతైనా మరణిస్తే, మరణించిన నాటి నుండి 10 రోజులలోగా ఐదు లక్షల బీమా సొమ్మును ప్రభుత్వం అతని కుటుంబానికి అందజేస్తున్నది. ఇందుకోసం నయాపైసా భారం రైతులపై వేయకుండా ప్రీమియం మొత్తాన్ని వందశాతం ప్రభుత్వమే ఎల్ ఐ సీ సంస్థకు చెల్లిస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా ఈ విధమైన రైతు బీమాను ప్రపంచంలో ఏ ప్రభుత్వం అందిస్తున్న దాఖలాలు లేదు. బీమా మొత్తం పొందడం కోసం రైతు కుటుంబం దఫ్తర్ కు పోవాల్సిన పనిలేదు, దరఖాస్తు ఇవ్వాల్సిన పని లేదు. మధ్యవర్తుల ప్రమేయం అస్సలు లేదు. జిల్లాలో ఇప్పటివరకు దాదాపు 6 వేల మంది రైతుల కుటుంబాలకు 309 కోట్ల ఆర్థిక సహాయం రైతుబీమా ద్వారా అందించడం జరిగింది.

గత తొమ్మిదేండ్లుగా రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేసింది. జిల్లాలో 2014 లో 4 వేల మంది రైతుల నుండి 18 కోట్ల విలువగల 13 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, 2023 యాసంగి సీజన్ లో సుమారు 36వేల మంది రైతుల నుండి ఒక లక్ష 87 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 386 కోట్ల రూపాయలు నేరుగా రైతుల ఖాతాలలో జమ చేసాము.



రైతు వేదికలు

వ్యవసాయ సంబంధమైన సాంకేతిక పరిజ్ఞానం ఇతర అంశాలపై రైతులు పరస్పరం చర్చించుకోవడానికి వీలుగా ప్రభుత్వం ప్రతీ ఐదువేల ఎకరాల క్లస్టర్ కు ఒక రైతు వేదికను అందుబాటులోకి తెచ్చింది. జిల్లాలో సుమారు 26 కోట్ల వ్యయంతో 116 రైతు వేదికలను నిర్మించింది.

నీటిపారుదల రంగం

వేసవిలో సైతం మత్తడి దుంకుతూ అలుగెల్లుతున్న చెరువులూ, ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా రిజర్వాయర్లకు చేరుతున్న నదీజలాలూ సాగునీటి రంగంలో తెలంగాణ సాధించిన అద్భుతాలను ఆవిష్కరిస్తున్నాయి. సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు సాగునీటి రంగంలో తీరని అన్యాయం జరిగింది. బాయిలు, బోర్లే దిక్కయిపోయిన రైతాంగం అప్పుల బాధలతో ఆత్మహత్యల పాలయింది. పాడుబడిన ఇండ్లు, బీడువడిన పొలాలతో తెలంగాణ బిక్కచచ్చిపోయింది. నేడు స్వరాష్ట్రంలో తెలంగాణ సాగునీటి రంగంలో స్వర్ణయుగాన్ని తలపిస్తున్నది. భారీ, మధ్యతరహా ప్రాజెక్టుల నిర్మాణంతో తెలంగాణ సస్యశ్యామల మాగాణంగా సాక్షాత్కరిస్తున్నది. అన్నపూర్ణగా అవతరించి, దేశానికే అన్నం పెడుతున్నది.

జిల్లాలోని మెట్ట ప్రాంతాలను సస్యశ్యామలం చేయుటకు సింగూర్ ప్రాజెక్టుపై సంగమేశ్వర మరియు బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణ పనులకు 4,427 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసింది. దీంతో 3 లక్షల



84 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. పనులు పురోగతిలో ఉన్నవి. జిల్లాలోని మంజీరా, నల్లవాగు, దబ్బ వాగు పై 11 చెక్ డ్యాముల నిర్మాణానికి 50 కోట్ల రూపాయలు మంజూరైనవి. సింగూర్ ప్రాజెక్టు ద్వారా 40,000 ఎకరాలకు, నల్లవాగు ద్వారా 4 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాం. నేడు జిల్లాలో మొత్తంగా లక్ష 90 వేల ఎకరాలకు సాగునీటి వసతి ఏర్పడింది. రానున్న రెండు మూడు ఏళ్లలో జిల్లాలో 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది.

మిషన్ కాకతీయ

కాకతీయుల నుండి ఆసఫ్ జాహీల దాకా నిర్మించి, పరిరక్షించిన చెరువులు ఆధునిక ప్రజాస్వామ్య పాలకుల హయాంలో శిధిలమైపోయాయి. కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్ర సారథిగా పగ్గాలు చేపట్టిన వెనువెంటనే చెరువుల పునరుద్ధరణ కోసం మిషన్ కాకతీయ పథకాన్ని ప్రవేశ పెట్టారు. ఈ పథకం గొప్ప ఫలితాలను ఇచ్చింది. చెరువులు బాగు పడటంతో నీటి నిల్వ సామర్థ్యం బాగా పెరిగింది. ప్రాజెక్టులతో అనుసంధానం చేయడంతో వేసవిలో సైతం చెరువులు జలకళను సంతరించుకుంటున్నాయి. భూగర్భ జల మట్టం పెరిగింది. జిల్లాలో 1.20 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ పొందింది. కేంద్ర ప్రభుత్వ అమృత్ సరోవర్ పథకానికి మన మిషన్ కాకతీయనే ప్రేరణగా నిలిచింది. మిషన్ కాకతీయ క్రింద నాలుగు విడతలలో చేపట్టిన పనులకు 240 కోట్ల రూపాయలు ఖర్చు చేసాము. నల్ల వాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులకు 24 కోట్ల 15 లక్షలు మంజూరు చేయడం జరిగింది. నారాయణఖేడ్ నియోజకవర్గం లో 8 నూతన చెరువుల నిర్మాణానికి 56 కోట్ల 48 లక్షల నిధులు మంజూరు చేసాం. ఆయా పనులు పురోగతిలో ఉన్నవి.

విద్యుత్తు రంగం

అన్నిరంగాలకూ 24 గంటలపాటు నిరంతరాయంగా, వ్యవసాయానికి ఉచితంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. తెలంగాణలో కరెంటు కోతలు, పవర్ హాలీడేలకు శాశ్వత ముగింపునిచ్చి, ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చరిత్ర సృష్టించారు. తెలంగాణ ఆవిర్భవించిన నాడు రాష్ట్రంలో స్థాపిత విద్యుదుత్పత్తి సామర్థ్యం 7,778 మెగావాట్లు మాత్రమే. ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో జరిగిన అద్భుతమైన కృషివల్ల నేడు తెలంగాణ స్థాపిత విద్యుదుత్పత్తి సామర్థ్యం 18,453 మెగావాట్లకు పెరిగింది.

తలసరి విద్యుత్తు వినియోగం సైతం ఒక ప్రధాన ప్రగతి సూచిక. 2014-15లో తెలంగాణలో తలసరి విద్యుత్తు వినియోగం 1,356 యూనిట్లు మాత్రమే ఉండేది. 2021-22 నాటికి అది 2,126 యూనిట్లకు పెరిగింది. ఇదే సమయంలో జాతీయ సగటును గనుక పరిశీలిస్తే 1,255 యూనిట్లుగా ఉన్నది. తెలంగాణ ఆవిర్భావానికి ముందు జిల్లాలో 33/11 కెవి సబ్ స్టేషన్లు 104 ఉండగా,అవి ఇప్పుడు 147 కు పెరిగాయి. మరో 11 మంజూరైనవి. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతిలో 32 కోట్ల ఖర్చుతో 9,795 వంగిన ,విరిగిన కరెంటు స్తంభాలను మార్చడం,9,343 ఇంటర్మీడియట్ పోల్స్, 1,967 స్టడ్ పోల్స్ ను,1229 కిలోమీటర్ల మేర స్ట్రీట్ లైట్ ఫేజ్ వైర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలో ఒక లక్ష 788 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి.

మిషన్ భగీరథ

స్వతంత్ర భారతదేశ చరిత్రను పరిశీలిస్తే, ఇంతకాలం పాలించిన ప్రభుత్వాలు తమ చేతకానితనంతో ప్రజలకు కనీసం తాగేందుకు స్వచ్ఛమైన నీళ్లను కూడా ఇవ్వలేదు. తాగునీటి కటకటతోపాటు కలుషిత జలాలతో వచ్చే వ్యాధుల బారినపడి ప్రజలు అనుభవించిన బాధలు వర్ణనాతీతం. దేశంలో తాగునీటి కష్టాలను సంపూర్ణంగా అధిగమించిన తొలి రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రమే.

గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కేసీఆర్ గారి మానస పుత్రిక అయిన మిషన్ భగీరథ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ నల్లాల ద్వారా సురక్షిత జలాలు సరఫరా అవుతున్నాయి. కలుషిత జలాల ద్వారా సంక్రమించే వ్యాధులను అరికట్టడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా సఫలీకృతమైంది. ఇంటింటికీ నల్లాల ద్వారా సురక్షితమైన నీటిని సరఫరా చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని 2020 సెప్టెంబర్ లో పార్లమెంట్ వేదికగా కేంద్రం ప్రకటించింది.

మిషన్ భగీరథను అతి తక్కువ సమయంలో, అతి తక్కువ వ్యయంతో పూర్తి చేశాము. జిల్లాకు మిషన్ భగీరథ ప్రాజెక్టు కింద 1689 కోట్ల రూపాయలు మంజూరైనవి. 1138 కోట్ల ఖర్చుతో జిల్లాలోని 944 నివాస ప్రాంతాలకు,115 రైతు వేదికలకు, 578 వైకుంఠధామాలకు నీటిని సరఫరా చేస్తున్నాం. ఇంట్రా విలేజ్ కింద జిల్లాలో 448 కోట్ల రూపాయల ఖర్చుతో 907 వాటర్ ట్యాంకులు, 3103 కిలోమీటర్ల అంతర్గత పైప్ లైన్ నిర్మాణం పూర్తయింది. 2,89,261 గృహాలకు ఇంటింటి నల్లా కనెక్షన్లు ఇవ్వడం జరిగింది.

ప్రజాపంపిణీ వ్యవస్థ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడగానే పేదలకు రేషన్ బియ్యం పంపిణీపై గత ప్రభుత్వాలు విధించిన పరిమితులను ఎత్తివేసింది. కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి ఆరు కిలోల చొప్పున రేషన్ బియ్యం అందజేస్తున్నది. ఇందుకోసం జిల్లాలో ఇప్పటివరకు 1094 కోట్లు ఖర్చు చేసింది. కరోనా సమయంలో కూడా 216 కోట్లు ఖర్చు పెట్టి ప్రజలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసింది. ఈ సంవత్సరం ప్రజా పంపిణీ వ్యవస్థకు జిల్లాకు బడ్జెట్ లో రూ.165 కోట్లు కేటాయించింది.

దళితబంధు

అణగారిన దళితజాతి సమగ్ర అభ్యుదయం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రవేశపెట్టిన విప్లవాత్మకమైన పథకమే దళితబంధు. దళితజాతి స్వశక్తితో, స్వావలంబనతో జీవించాలనే బలమైన సంకల్పంతో ముఖ్యమంత్రి గారు ఈ పథకానికి రూపుదిద్దారు. చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నది. దళితబంధు పథకం క్రింద సంగారెడ్డి జిల్లాలో 5 అసెంబ్లీ నియోజక వర్గాలలో 444 మంది ఎస్సీ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయల చొప్పున 44 కోట్ల 40 లక్షల రూపాయలతో వివిధ రకాల పథకములను మంజూరు చేయడం జరిగింది. లబ్ధిదారులు సక్రమంగా వ్యాపారం చేస్తూ సంతోషంగా జీవిస్తున్నారు. దళిత విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ కింద 20 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తున్నది. ఈ పథకం క్రింద జిల్లాలో 42 మంది విద్యార్థులకు 8 కోట్ల రూపాయల స్కాలర్ షిప్ లు మంజూరు చేయడం జరిగింది. తెలంగాణ ఏర్పడే నాటికి జిల్లాలో ఎస్సీ ల కోసం రెసిడెన్షియల్ విద్యాలయాలు 11 ఉంటే, తెలంగాణ ఏర్పడిన తరువాత 13కు పెరిగాయి. వీటిలో విద్యార్థుల సంఖ్య 6,480 నుంచి 8,360 కు పెరిగింది. దళితులకు గృహావసరాల కోసం 101 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్నది. జిల్లాలో ఇప్పటివరకు 17,069 మందికి సుమారు 5 కోట్లు నిధులు ఖర్చు చేసింది.

గిరిజన సంక్షేమం

ఇచ్చిన మాట ప్రకారంగా గిరిజనుల ఆకాంక్షలను నిజం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గిరిజనులకు విద్య, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తూ విప్లవాత్మక నిర్ణయం తీసుకొన్నారు.



సామాజిక సేవలో కౌన్సిలర్ నాని







- పేదలకు ఆపన్న హస్తం
- కరోనా సమయంలో వార్డు ప్రజలకు అండగా..
- యువతకు ఆదర్శం

నవతెలంగాణ జోగిపేట

జోగిపేట మున్సిపాలిటీలో అతి చిన్న వయస్సులోనే కౌన్సిలర్‌గా ఎన్నికై , సామాజిక సేవలో దూసుకుపోతూ అందరి మన్నలను పొందుతున్న యువ కెరటం కొరబోయిన నాగరాజు (నాని). జోగిపేట పట్టణంలోని 12వ వార్డు కౌన్సిలర్‌గా స్వతంత్రంగా పోటీ చేసి గెలుపొందారు. తర్వాత బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. పట్టణంలో మంచి గుర్తింపు సాధించుకున్నారు.

విద్యార్థి నాయకునిగా...

విద్యార్థి దశ నుంచే రాజకీయాల పట్ల ఆసక్తిని పెంచుకున్న ఆయన యువతను ప్రొత్సహిస్తూ వివిధ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే వారు. యువతకు చేదోడు వాదోడుగా ఉంటూ యువజన కార్యక్రమాలను పాల్గొనేవారు. రాజకీయాల్లో చేరి ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో ఇటు వైపు వచ్చారు. మొదటి అడుగుతోనే విజయాన్ని సొంతం చేసుకున్నారు.

కరోనాలో ప్రజలకు అందుబాటులో..

కరోనా సమయంలో వార్డు ప్రజలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేయడమే కాకుండా వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. యువతకు అన్నా అంటే నేనున్నానంటూ అందుబాటులో ఉండి వారికి అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నాడు. వాటిలో అందుబాటులో ఉంటూ కరోనా మహమ్మారి పట్ల ప్రజలను చైతన్యవంతులను చేశారు.

పెళ్లిళ్లకు పుస్తెమట్టెల పంపిణీ

వార్డు పరిధిలోని నిరుపేదలకు ఎలాంటి కష్టమొచ్చినా ఆదుకునేందుకు ముందుకు వస్తున్న నాని. నిరుపేదల ఇండ్లల్లో జరిగే పెళ్లిళ్లకు పుస్తెమెట్టెలు, సరుకులను పంపిణీ చేస్తూ ఆదుకుంటున్నాడు. వార్డుకు చెందిన వారు మరణించిన సమయంలో కూడా అంత్యక్రియలకు తన వంతుగా నగదు రూపేణా అందజేస్తున్నాడు. హిందువుల పవిత్ర పండల రోజున వార్డు ప్రజలకు స్వీటు బాక్సులు పంపిణీ చేయడం, యువకులకు క్రీడా సామాగ్రి, టీషర్టులు పంపిణీ చేస్తున్నాడు. కుల సంఘాలకు విరాళాలను అందజేస్తూ దేవాలయాల అభివృద్ధికి కూడా తన వంతు సహాయ, సహకారాలను అందజేస్తున్నాడు.

జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహణ

స్థానిక యువకుల సూచన మేరకు జోగిపేట పట్టణంలో ఇటీవల ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీల%శీ% మధు ముదిరాజ్, మఠం బిక్షపతి లను ఆహ్వానించి వారి చేతుల మీద యువతకు స్ఫూర్తినింపారు. సొంతంగా డబ్బులు ఖర్చు పెట్టి యువతకు ఆదర్శంగా నిలిచారు. దీంతో పట్టణ యువకులంతా ఆనందాన్ని వ్యక్తం చేశారు.

వార్డు అభివృద్ధికి చర్యలు

వార్డులో మున్సిపల్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం, మురికా కాల్వల నిర్మాణం, వీధి లైట్ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నాడు నాని. వాటిలో మంచినీటి సమస్య కూడా లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతిరోజు కాలనీలో తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. వాటికి పరిష్కార మార్గాలు చెబుతున్నారు.

ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం



ప్రజలకు సేవ చేయాలన్న ఆశయంతో తాను రాజకీయాల్లోకి వచ్చానని ఆయన తెలిపారు. ముఖ్యంగా యువతలో మార్పు తీసుకువచ్చేందుకు తాను ఎంతగానో కృషి చేస్తున్నానన్నారు. మొదటిసారి తనను గెలిపించి ముందుకు నడిపించిన వార్డు ప్రజలకు కృతజ్ఞుడిని అన్నారు. వార్డు అభివృద్ధి లక్ష్యంగా తాను పనిచేస్తున్నారు. తనపై మరింత బాధ్యత పెరిగిందని ఆయన అన్నారు.

– కోరబోయిన నాగరాజు,
కౌన్సిలర్, జోగిపేట





నవతెలంగాణ









ప్రజలే నా బలం.. బలగం

- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రజలే నా బలం.. నా బలగం అని ఆర్థిక, వైద్య , ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఓటు ద్వారా చూపించిన ప్రేమకు నా ప్రాణం ఉన్నంత వరకు సేవ చేస్తానని, దేశంలోనే సిద్దిపేటను ఆదర్శంగా నిలిపేందుకు శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. మంత్రి జన్మదిన సందర్భంగా ఆయన మాటాల్లో... రాష్ట్రం అవతరించి పదేళ్లలోనే తెలంగాణలో నూరేళ్ల అభివృద్ధిని సాకారం చేసుకున్నాం. మన రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు భారతదేశానికే దశ, దిశ నిర్దేశించేలా ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. పద్నాలుగేళ్ల పోరాటం, తొమ్మిదేళ్ల సంకల్పంతో నేడు తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిగా నిలిచింది. ఇది మనమంతా గర్వపడాల్సిన సందర్భం. అందుకే నేటి నుండి 21రోజుల పాటు అన్ని రంగాల ప్రగతిని ఆవిష్కరిస్తూ ఘనంగా దశాబ్ది సంబరాలు చేసుకోవాలని నిర్ణయించుకున్నాం. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దీక్షాదక్షతలో మన రాష్ట్రం ముందడుగు వేస్తున్నది. మన సిద్దిపేట జిల్లా సైతం ఎన్నో కీర్తికిరీటాలను సిద్ధించుకుందనే విషయం మీకందరికీ తెలుసు. ప్రస్తుత తరుణంలో తొమ్మిదేళ్ల క్రితం నాటి అచేతనా వస్థలు.. అద్భుతమైన స్థితిగతులను మననం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.

నూతన జిల్లాతో నవశకం

తెలంగాణ రాష్ట్రం అవతరిస్తే సిద్దిపేట జిల్లా ఆవిర్భవిస్తుందని సీఎం కేసీఆర్ పదేపదే ప్రస్తావించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వారు అన్నట్లుగానే నాలుగు దశాబ్దాల కలను సాకారం చేస్తూ సిద్దిపేట జిల్లాను ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నారు. వ్యయప్రయాసలతో సంగారెడ్డికి పోయివచ్చే బాధల నుండి ఈ ప్రాంత ప్రజలకు ఉపశమనం కలిగించారు. జిల్లాతో పాటు గజ్వేల్, హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలు, కొత్త గ్రామాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. పాలనాపరమైన సంస్కరణలతో ప్రజాప్రయోజనాలకు మరింత ఊతమిచ్చినట్లు య్యింది. ఇంతటి సువిశాలమైన కలెక్టరేట్ కాంప్లెక్స్‌తోపాటు పక్కనే పోలీస్ కమిషనరేట్ హెూదాతో అద్భుతమైన భవనాన్ని నిర్మించుకున్నామంటే కేవలం జిల్లా ఏర్పాటుతోనే సాధ్యమైందనే విషయాన్ని గర్వంగా చెప్పుకోవాల్సిన అవసరం ఉంది.

తొమ్మిదేళ్లలో పదింతల ఫలితం

-అన్నం మెతుకులు పండించే అన్నదాతల ఆత్మహత్యలతో తల్లడిల్లిన నేల ఇది. ఎండిపోయిన బావులు, బోర్లతో వ్యవసాయం చేయలేని దుర్భిక్షమైన రోజులను మనమంతా కళ్లారా చూశాం. కాలిపోయిన మోటార్లు, పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేయించడంతోనే రైతుల సమయమంతా వృధా అయ్యే పరిస్థితి ఉండేది. ఆనాటి పాలకులు తెలంగాణలో వ్యవసాయం చేయడమంటే దండగ అంటూ చిత్రీకరించారు. కానీ నేడు సగం దేశానికి అన్నం పెడుతుందని కలలో కూడా ఊహించి ఉండము. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టు కాళేశ్వరంతో గోదావరి జలాలను మన సిద్దిపేట జిల్లాలోని గ్రామగ్రామాన పారించుకోవడం జరుగుతుంది. మిషన్ కాకతీయతో చెరువుల అభివృద్ధి సాధ్యమైంది. రాష్ట్రం రాకముందు 2013వ సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 79 వేల 539 మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండించగా.. 2022వ సంవత్సరంలో 7లక్షల 54వేల 726 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. ఆనాడు ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో కేవలం 104 కోట్ల రూపాయలను జమ చేయగా ప్రస్తుతం 15వందల 26కోట్ల రూపాయలను రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రభుత్వం చెల్లించింది. రైతులకు పెట్టుబడి సాయం క్రింద ఇప్పటి వరకు 27 వందల 56 కోట్ల రూపాయలను నేరుగా వారి ఖాతాల్లో జమచేసి రైతుబంధుగా ఈ ప్రభుత్వం మాట నిలబెట్టుకుంటున్నది. రైతుభీమా ద్వారా జిల్లాలో ఇప్పటికే 4వేల 475 రైతు కుటుంబాలకు 223కోట్ల 75లక్షల రూపాయలను అందజేయడం జరిగింది. ఆంధ్రా ప్రాంతంలోనే కనిపించే ఆయిల్‌పామ్ తోటలను నేడు మనం ఊరూరా సాగు చేస్తున్నాం. మన జిల్లాలో నిర్మించిన రిజర్వాయర్లు, పెరిగిన భూగర్భ జలాల వల్లే ఆయిల్‌పామ్ సాగుకు అనుకూల వాతావరణం ఏర్పడింది. 50వేల ఎకరాల లక్ష్యంగా మొదలై ప్రస్తుతం దాదాపు 9వేల ఎకరాలకు చేరడం సంతోషించదగిన విషయం. ఆయిల్‌పామ్ సాగును ప్రొత్సహించడానికి నంగునూరు మండలం నర్మెటలో 300కోట్ల రూపాయలతో ఫ్యాక్టరీని కూడా నిర్మించుకోవడం జరుగుతోంది.

సొంతింటికి కొండంత అండ

నాడు పేదల ఇంటి నిర్మాణం కొరకు ప్రభుత్వాలు నామమాత్రంగా సాయం చేశాయి. పేదవాళ్ల సొంతింటి కలను నిజం చేస్తూ మన జిల్లాలో ఇప్పటి వరకు 802కోట్ల రూపాయల వ్యయంతో 15వేల 929 ఇండ్లు మంజూరు కాగా 10వేల 122 ఇళ్లను నిర్మించి అర్హులైన లబ్దిదారులకు అందించడం జరిగింది.



త్వరలోనే గృహలక్ష్మీ పథకం ద్వారా సొంతింటి నిర్మాణం కోసం 3లక్షల రూపాయల సహాయాన్ని ప్రభుత్వము నిరుపేదలకు అందించడానికి సిద్దంగా ఉన్నాము.

అభాగ్యుల ఆకలితీరుస్తున్న 'ఆసరా'

పేద ప్రజల కన్నీరు తూడవని ఆర్థిక ప్రగతి అస్థిరమైనది, అనైతికమైనదని భావించే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆసరా పింఛన్లను అందించే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. 2013వ సంవత్సరంలో మన జిల్లా వ్యాప్తంగా 1లక్ష 29వేల మందికి 200 రూపాయల చొప్పున 3కోట్ల 39లక్షల రూపాయలను మాత్రమే ప్రతీనెల పింఛన్లు అందించగా.. నేడు 1లక్షా 92వేల మందికి ప్రతీనెల 40కోట్ల రూపాయలను ఫింఛన్ లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతున్నది. దివ్యాంగులకు 3వేల 16 రూపాయలు, మిగితా వర్గాలకు 2వేల 16 రూపాయలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

అక్కాచెల్లెళ్ల ఆర్థిక సాధికారత

మహిళల ఆర్థిక అభివృద్ధిలో తోడ్పాటు అందించడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. 2013లో మన జిల్లా వ్యాప్తంగా ఉన్న 6వేల 993 స్వయం సహాయక సంఘాలకు కేవలం 169 కోట్ల 77లక్షల రూపాయలు మంజూరు చేయగా.. నేడు 11వేల 699 సంఘాలకు 602 కోట్ల 47లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలను మంజూరు చేయడం జరిగింది. శ్రీనిధి ద్వారా జిల్లాలో 2వేల 998 మహిళా సంగాలకు 54కోట్ల 15లక్షల రూపాయలను మంజూరు చేసుకొని అక్కాచెల్లెళ్లకు ఆసరాగా నిలిచిన ప్రభుత్వం కూడా మనదే. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలోనూ గడిచిన తొమ్మిదేళ్లలో 426 కోట్ల రూపాయలను మహిళా సమాఖ్యలకు బ్యాంకుల ద్వారా రుణాన్ని అందించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. వీధి వ్యాపారుల స్వయం సమృద్ధి కొరకు 15వేల మందికి 20కోట్ల రూపాయల రుణాలను సైతం అందించుకోవడం కూడా గర్వపడాల్సిన విషయమే.

రహదారులు.. రాచబాటలు

రవాణా వ్యవస్థ మెరుగుపడితేనే ప్రజల జీవనప్రమాణాలు కూడా పెరుతాయనే ఆలోచనతో ఈ ప్రభుత్వం రహదారుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి మన జిల్లాలో 1961 కిలోమీటర్ల నిడివి గల పంచాయితీ రాజ్ రహదారులు ఉండగా ప్రస్తుతం 26వందల 52 కిలోమీటర్లకు అభివృద్ధి చేసుకోవడం జరిగింది. అదే విధంగా 990 కిలోమీటర్ల నిడివి గల ఆర్అండ్‌బి రహదారులను 1208 కిలోమీటర్లకు విస్తరించుకొని రవాణా వ్యవస్థను మెరుగుపర్చుకున్నాము. రహదారుల అభివృద్ధి కోసం దాదాపుగా 2వేల కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. 297 కోట్ల రూపాయలతో గజ్వేల్ రింగ్ రోడ్డు పూర్తయ్యి నేడు అందుబాటులోకి వచ్చింది. 160 కోట్ల రూపాయలతో సిద్దిపేట చుట్టూ 74 కిలోమీటర్ల రింగు రోడ్డు పనులు తుదిదశకు చేరుకున్నాయి. 172 కోట్ల రూపాయలతో సిద్దిపేట నుండి కిష్టాపూర్ వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. సిద్దిపేట జిల్లా కేంద్రం మీదుగా మెదక్-ఎల్కతుర్తి జాతీయ రహదారి, సిరిసిల్ల-జనగామ జాతీయ రహదారి పనులు త్వరగా పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయడం జరుగుతున్నది.

బడికి బాసట.. ఉత్తీర్ణతలో ఉత్సాహం

అరకొర సౌకర్యాలు, ఇరుకైన తరగతి గదులు, శిథిలావస్థలో ఉన్న భవనాలతో అస్తవ్యస్థంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు నేడు ఉజ్వలమైన స్థితిలో వెలుగులు ప్రసరిస్తున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ విద్యను ప్రగతిశీల మార్గంలో పయనింపచేస్తున్నారు. మన ఊరు-మన బడి, మన బస్తీ- మన బడి అనే కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి బాటలు వేస్తున్నారు. జిల్లాలో 976 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా మొదటి విడతలో 343 పాఠశాలలను ఈ కార్యక్రమం ద్వారా ఎంపిక చేసి 12 రకాల మౌలిక వసతులను కల్పిస్తున్నారు. ఇప్పటివరకు 40కోట్ల 57లక్షల రూపాయలను వెచ్చించడం జరిగింది. పదో తరగతి ఫలితాల్లోనూ మన జిల్లా అగ్రస్థానానికి చేరిందనడం గర్వకారణం.











హరిత తెలంగాణగా తీర్చిదిద్దిన కేసీఆర్

- తెలంగాణ ఫారెస్ట్ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ -గజ్వేల్

రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా తీర్చిదిద్దిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని తెలంగాణ ఫారెస్ట్ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల లో భాగంగా ఆయన నవ తెలంగాణతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఎన్నో పోరాటాల మధ్య అమరవీరుల త్యాగ ఫలితం, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణ త్యాగానికైనా వెనుకాడలేదని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని సాధించుకొని ఉద్యోగ, ఉపాధి పరిశ్రమలు తీసుకురావడమే కాకుండా ప్రతి గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కంకణం కట్టుకున్నార న్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కృషితోపాటు రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక దృష్టితో గజ్వేల్ నియోజకవర్గం తో పాటు ఇతర ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో హరిత తెలంగాణ తీర్చిదిద్దేందుకు గత తొమ్మిది సంవత్సరాలుగా రెండు కోట్ల 70 లక్షల మొక్కలను నాటినట్లు తెలిపారు. రాష్ట్రంలో 13, 600 గ్రామపంచాయతీ ఉండగా ప్రతి గ్రామపంచాయతీలో నర్సరీలు ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా ఉద్యానవనాలు ఏర్పాటు దిశగా అడుగు పడ్డాయి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన రోడ్ల గుండా ఇరుపక్కల మొక్కలు నాటి ప్రతిరోడు ఆకుపచ్చగా తయారయ్యిందన్నారు. రాష్ట్రంలో 33 లక్షల ఎకరాల్లో సీల్డ్ బోర్డు ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. ఆటవి భూములు ఫారెస్టు మొక్కలు నాటడం జరిగిందన్నారు. ప్రస్తుతం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ లో 177 ఎకరాల్లో ఫారెస్ట్ ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 138 మున్సిపాలిటీలో అర్బన్ పార్కులు ఏర్పాటు చేశామన్నారు. మొక్కలు నాటడమే ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేస్తున్న మన్నారు. నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేక డివైడర్ చేసి మూడు అంచెలుగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ వర్షాలు భారీగా కురవాలంటే ప్రతి గ్రామం వనంగా మారాలని ఉద్దేశంతో హరిత లక్ష్యాన్ని తీసుకొచ్చారన్నారు. గజ్వేల్ పట్టణంలో ఒకేరోజు ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా లక్ష 116 మొక్కలు నాటిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు. ప్రస్తుతం అదే మొక్కలు ఇప్పుడు గజ్వేల్ పట్టణంలో ఆకుపచ్చ గజ్వేల్ గా మారిందన్నారు. అదేవిధంగా మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ ప్లాంట్ల వద్ద చెరుకుంట్ల వద్ద పొలం గట్ల వద్ద మొక్కలు నాటి ఆకుపచ్చగా మార్చినట్లు ఆయన పేర్కొన్నారు. గత 9 సంవత్సరాలుగా చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకు కేసీఆర్ నాయకత్వంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఈ ఉత్సవాల్లో హరిత తెలంగాణ కోసం ఒకరోజు కేటాయించామన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో చేస్తున్న అభివృద్ధిలో రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పాత్ర గొప్పదని ఆయన పేర్కొన్నారు. హరిత సిద్ధిపేటకు గజ్వేల్ గా తీర్చిదిద్దిన ఘనత హరీష్ రావుకుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటించి రోగ నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడంలో మంత్రి హరీష్ రావు ప్రజల మనసును గెలుచుకున్నారన్నారు.

జెండా ఎగరేసిన వంటేరు ప్రతాప్‌రెడ్డి



నవ తెలంగాణ -గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేటు సంస్థల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ లో ఉన్న క్యాంప్ ఆఫీసులో తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. మున్సిపల్ కార్యాలయం ముందు చైర్మన్ రాజమౌళి, మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద చైర్మన్ శ్రీనివాస్, ఆత్మ కమిటీ డివిజన్ కార్యాలయం వద్ద చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి పంగ మల్లేశం ఎంపీడీవో కార్యాలయం వద్ద జాతీయ జెండాలు ఎగరవేశాలు. అంతేకాకుండా సమీకృతం భవన వద్ద ఆర్డిఓ విజయేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెంకట్ గౌడ్, తదితరులు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం లో పాల్గొన్నారు.

మంత్రి పుట్టినరోజు సందర్భంగా నేడు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నంగునూరు

సిద్ధిపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రియతమ నాయకులు, ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పుట్టినరోజు సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ల, సుఖసంతోషాలతో ఉండాలని మంత్రి ఇష్ట దైవం కొనాయపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్ తెలిపారు. నంగునూరు మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు,విద్యార్థి విభాగం,యువజన విభాగం, మహిళలు,రైతుబంధు సభ్యులు అందరూ హాజరుకాగలరని కోరారు.

హరీశ్‌రావుకు శుభాకాంక్షలు చెప్పిన జుబేర్ పాషా



నవతెలంగాణ ములుగు

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంత్రి హరీశ్‌రావును రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్ పాషా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి పాల్గొన్నారు

కంటి వెలుగు

ఆ.వె
పల్లె బస్సు నెక్కి పట్టణానికి పొయి!
కూలినాలి జేసి కూడబెట్ట!
కష్టమచ్చి దుడ్డు ఖర్చయిపోయరా!
బతుకు యెట్ల గడుచు బాధతోడ!!

ఆ.వె
వయసు మీద పడగ వగచుటేలకుమిలి!
వ్యర్థమైన బతుకు అర్థమవదు!
కళ్లు కనపడకను కావు పనులు చేయ!
కంటి వెలుగు పథకమెంట నుండు!!

ఆ.వె
కళ్లు కనబడకను కలత చెందకిపుడు!
డబ్బులేక యింక జబ్బు పడకు!
కంటి వెలుగు నిచ్చు ఖర్చులేకను డబ్బు!
కంటి వెలుగు పథ కమెంట నుండు!



– కనకయ్య
మల్లముల, చీఫ్ మేనేజర్ (రిటైర్డ్),
సిద్దిపేట,
సెల్: 9440554042



ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మర్కూక్

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మర్కూక్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామ పంచాయతీలలోని ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయాల వద్ద శుక్రవారం జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కార్యాలయం వద్ద ఎంపీపీ పాండు గౌడ్ తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దారు భాగ్యరేఖ రైతు వేదిక వద్ద వ్యవసాయాధికారి నాగేందర్ రెడ్డి, మర్కూక్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి భాస్కర్ ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ సర్పంచ్ లు జాతీయ జెండాలను ఎగురవేసి తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైసీపీ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, ఆప్సన్ సభ్యురాలు లక్కాకుల సాహేర నరేష్, సర్పంచ్ భాస్కర్, ఎంపిటిసి గోలి నరేందర్, తహసిల్దార్ భాగ్యరేఖ, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, వ్యవసాయాధికారి నాగేందర్ రెడ్డి, ఎంపీఓ రాజలింగం, ఐకెపి సిబ్బంది సి సి రమేష్, కవిత, బిఆర్ఎస్ నాయకులు మహేష్,కృష్ణ, శ్రీనివాస్ గౌడ్,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు, కృష్ణమూర్తి, విద్యాధర్ రెడ్డి, ఆయా శాఖల ఏఈలు ఆయా శాఖల అధికారులు బి ఆర్ఎస్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







నవతెలంగాణ-బెజ్జంకి: మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి.మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు,అయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు,పాఠశాలల్లో ఉపాధ్యాయులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు జాతీయ జెండాను ఎగురవేసి రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరిపారు. ఎంపీపీ నిర్మల,జెడ్పీటీసీ కవిత,ఎఎంసీ చైర్మన్ కచ్చు చంద్రకళ, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు,ఎంపీడీఓ అంజయ్య, ఎంపీఓ విష్ణు వర్ధన్,బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు,ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది హజరయ్యారు.

హుస్నాబాద్ లో ఘనంగా ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం హుస్నాబాద్ పట్టణం, మండల పరిషత్ కార్యాలయం తో పాటు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు బోజు రమాదేవి రవీందర్ , వాల్ల సుప్రజ, బొజ్జా హరీష్, గూల్ల రాజు, చిత్తారి పద్మ తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లకావత్ మానస సుభాష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామాలలో సర్పంచ్ లు గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమారస్వామి, ఎంపీ ఓ సత్యనారాయణ, సర్పంచులు వంగ విజయలక్ష్మి, తరాల లత మహేందర్, తోడేటి రమేష్, గంగం మదన్ మోహన్ రెడ్డి, పిట్టల సంపత్, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు తోటపల్లి గ్రామంలో జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. సిపిఐ పార్టీ కార్యాలయం లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపి మల్లేష్ జెండాను ఆవిష్కరించారు.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో..

నవతెలంగాణ ములుగు

మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను స్పెషల్ ఆఫీసర్ అరుణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



మంత్రి జన్మదినం సందర్భంగా నేడు ఉచిత వైద్య శిబిరం

నవ తెలంగాణ - సిద్దిపేట

ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు జన్మదిన సందర్భంగా 18 వ వార్డులోనీ పాత గ్రామపంచాయతీ వార్డు కార్యాలయంలో అద్వైత హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు 18వ వార్డు టిఆర్ఎస్ నాయకులు అడ్డగట్ల శేఖర్ , వార్డు కౌన్సిలర్ కావేరి అంజి తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ వార్డులోని ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని , ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం వరకు వైద్య శిబిరం కొనసాగుతదని అన్నారు.





అభివృద్ధి.. అండ.. కలిపితే హరీశ్‌రావు

నవతెలంగాణ - సిద్దిపేట

అపర భగీరథుడు, నిరంతర కృషీవలుడు, తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరగని బాటసారి, అభివృద్ధి సాధకుడు, ఓటమి ఎరుగని దీశాలి, ట్రబుల్ షూటర్‌గా ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు పేరొందారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ.. ప్రజా మన్నలను పొందుతున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, తనను నమ్ముకుని వివిధ పనులపై వచ్చే ప్రజలకు అండగా నిలుస్తూ, వారి సమస్యలను పరిష్కరిస్తూ హరీశ్ అన్నగా నిలిచారు. సొంత పార్టీలోనే కాకుండా ఇతర పార్టీ నేతల నుంచి కూడా మన్ననలను అందుకున్న ఏకైక నాయకుడిగా హరీశ్ రావు గుర్తింపు పొందారు. నమ్మిన సిద్ధాంతంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కు కుడిభుజంగా, నవ రాజకీయ చైతన్య దీప్తిగా ఉన్నారు. నేడు మంత్రి హరీశ్‌రావు జన్మదినం సంద ర్భంగా ప్రత్యేక కథనం..

తొలిసారి 2004లో సిద్దిపేట శాసనసభ నియోజక వర్గం నుంచి హరీశ్ రావు ఎన్నికయ్యారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్‌లో యువజన సర్వీసులు , ప్రింటింగ్ స్టేషనరీ శాఖ మంత్రిగా పనిచేశారు.

సిద్దిపేట శాసన సభ స్థానానికి 2004 అక్టోబర్ జరిగిన ఉప ఎన్నికల్లో పోటీ చేసి 24,827 ఓట్ల మెజార్టీతో గెలు పొందారు. 2008లో జరిగిన ఎన్నికలలో 58,935 మెజార్టీతో గెలుపొందారు. 2009లో జరిగిన ఎన్నికలలో 64, 677 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2010లో 95, 878 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2014లో 93, 328 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2018లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో దేశంలోని అత్యధికంగా 1 లక్ష 20 వేలు మెజార్టీతో గెలుపొందారు. ఎప్పుడు పోటీ చేసిన ఎన్నికలలో తన ప్రత్యర్థులకు డిపాజిట్లు రాకుండా వారి డిపాజిట్లను గల్లంతు చేశారు.

మంత్రివర్గంలో స్థానం..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందే 2004 - 2005 సంవత్సరంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్‌లో యువజన సర్వీసుల శాఖ మంత్రిగా పనిచేశారు. 2014- 2018 మధ్యకాలంలో నీటిపారుదల, మార్కెటింగ్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా విధులు నిర్వహించారు. 2019 నుండి ఇప్పటివరకు ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా విధులు నిర్వహిస్తున్నారు.

పదవులకే వన్నెతెచ్చిన దీశాలి

హరీశ్ రావు తాను ఏ పదవులు చేపట్టిన ఆ పదవులకే వన్నె తీసుకువచ్చే వ్యక్తి. నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో రోజుకు 20 నుండి 21 గంటల పాటు పనిచేస్తూ కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తనకంటూ ఒక ముద్ర వేసుకున్నారు. కాలేశ్వరం నుండి కొండపోచమ్మ ప్రాజెక్టు వరకు ఎప్పుడూ పనులు పర్యవేక్షిస్తూ , అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ, ప్రాజెక్టు నిర్మాణంలో అల్పు ఎరుగకుండా పనిచేశారు. ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అన్ని శాఖలకు ప్రాతినిధ్యం వహించే విధంగా నిధులను కేటాయించి, తన తోటి మంత్రుల అభిమానాన్ని పొందారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కల్పించే విధంగా విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చారు. ఈ మధ్యనే మహిళలకు ప్రతి మంగళవారం కొన్ని ప్రత్యేకంగా ఎన్నుకున్న ప్రభుత్వ ఆసుపత్రులలో, చికిత్సలను అందిస్తూ మహిళల పక్షపాతిగా నిలిచారు. ఇలా తను ఏ బాధ్యతలు చేపట్టిన ఆ బాధ్యతలకు వన్నె తెచ్చే విధంగా పనిచేశారు. సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, ప్రజలకు ఒక పెద్ద అన్నగా , ఒక పెద్ద దిక్కుగా నిలిచారు. ఇలానే సేవ చేస్తూ, నిండు నూరేళ్లు జీవించాలని ప్రజలు మంత్రి హరీశ్ రావు జన్మదిన సందర్భంగా ఆశీర్వదించారు.



ఆత్మీయతకు చిరునామా!

చిరునవ్వుతో గెలువడం నిన్ను
చూసే నెర్చుకోవాలి
నీ అడుగులే అభివృద్ధి జాడలై
హారతి పండతాయి
నీ మాట కోసం జనం గుమికూడి
సమయాన్ని మరిచి పోతారు
నీ స్పర్శ తాకితే పులకించే ఆనందం
ముందు తమ కష్టం
దూదిపింజెమౌతుంది
ఏ అపదొచ్చిన ఏడు కొండల సామి
కన్న ముందు నువ్వే గుర్తుకొస్తావు
అపరాత్రి అర్ధరాత్రి తేడా లేకుండా
స్పందించే నీ తీరుకు వశీకరణం
కావడమే
ఒక నలుగురు కూడితే అక్కడ నీ
పేరు మారు మోగుతుంది
నా అన్న పదం నిన్ను చూస్తే
మనసులో నాటుకుపోతుంది
నీ చెవికి మా కోరిక చెరితే చాలు
కార్యరూపం దాల్చుతుంది
నువ్వు ఇచ్చే భరోసా తో పోయిన
ప్రాణం తిరిగి వస్తుంది
నీ రాక కోసం మా హృదయం
మైదానమై విస్తరిస్తుంది
నీ వేగం అందుకొంటే అధికారుల
రోగలన్ని పారిపోతాయి
నీ దగ్గర ఏ అక్షయపాత్ర ఉందో నీ
సహచర మంత్రాంగం అశ్చర్యపడుతుంది
కాళేశ్వరం ప్రాజెక్టును పరిగెత్తించిన తీరు
చేరుగని స్వప్నం మాకు
ప్రతి ఆసుపత్రి లో నీ పనితనం ను
ఆవిష్కరించి ఎదురోస్తుంది
ప్రతి పల్లె నీ రాక కోసం ఇంటి మనిషిలా
ఎదురు చూస్తోంది
నిన్ను చూసి ప్రభుత్వరంగాలు కొత్త
చరిత్రను రాసుకుంటాయి
నిన్ను కన్నందుకు ఈ నేల గర్వంతో
ఉప్పొంగుతుంది
నీ జన్మదినం మాకు వందెండ్ల దారి దీపమై
నడిపిస్తుంది
మా మనోతోరణాలతో
శుభాకాంక్షలు చెప్పి
తప్పించుకోము
నీకిచ్చిన మాటనే
మంత్రంలా పాటిస్తాం అని
హామీ ఇస్తున్నాము
స్వచ్ఛా సిద్దిపేట
కోసం ఇంటిల్లిపాదీ ప్రతిజ్ఞ చేస్తున్నాము



- డబ్బీకార్ సురేందర్, యువ సాహితీ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, సిద్దిపేట జిల్లా, సెల్: 9618789598






జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు
నమ్మిన సిద్ధాంతలకు రాజీపడని నాయకుడు....
భావితరలకు స్ఫూర్తి ప్రధాత....
తెలంగాణ ఉద్యమ కెరటం మా "తన్నీరు"....
నేటి యువతకు ఆదర్శవంతమైన చతురత కలిగిన మార్గదర్శి....
రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు
తన్నీరు హరీష్ రావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
భారత రాష్ట్ర సమితి
అందోల్ నియోజకవర్గం
కొరబోయిన నాగరాజు (నాని) ముదిరాజ్
బీఆర్ఎస్ జిల్లా యువ నాయకులు, ఆందోలు - జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్

హోం మంత్రిని కలిసిన బీరయ్య యాదవ్

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలకు అధికారికంగా సంగారెడ్డికి విచ్చేసిన రాష్ట్ర హెూంశాఖ మాత్యులు మహమూద్ అలీని తెలంగాణ ఉద్యమ కారుడు, రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బీరయ్య యాదవ్ పుష్పగుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు.



నవతెలంగాణ 13
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం 03 జూన్ 2023



తెలంగాణ దేశానికి దిక్సూచి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంక్షేమ పథకాలతో అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలుస్తున్నదని ఎస్ హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణంలోని తన క్యాంపు కార్యాలయ ఆవరణంలో జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నో అవరోధాలు ఎదుర్కొని తెలంగాణ బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిందన్నారు. దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పర్సన్ బొంగుల విజయ లక్ష్మి రవి, వైస్ చైర్మెన్ లత విజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి నర్సింలు, సీడీసీ మాజీ చైర్మెన్ విజేందర్ రెడ్డి, మైనార్టీ టౌన్ ప్రసిడెంట్ అంజద్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల్లో పండుగ వాతావరణం ప్రస్ఫుటించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది సంబురాలు ఘనంగా పండుగ వాతా వరణంలో మనస్సుకు ఆహ్లాదాన్ని కలిగిం చేలా జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాల యంలో రెవెన్యూ,పోలీస్ శాఖ అధికారులతో దశాబ్ది ఉత్సవాల పై సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పట్టణ వ్యాప్తంగా పండగ వాతావరణం కనిపించాలన్నారు. ప్రధాన రహదా రికి ఇరు వైపుల గల అన్ని వాణిజ్య సముదాయాలు, హెూటళ్ళు, దా బాలు, దుకాణాలకు సీరి యల్ బల్బులతో అలంకరించాలని, దశాబ్ది ఉత్సవా లకు సంబంధించిన ఫ్లెక్సీ ఏర్పాటు చేసుకునేలా ఆయా షాపుల వారిని ప్రోత్సహించాలని సంబం ధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ నగేష్, సంగారెడ్డి, పటాన్‌చెరు డిఎస్పీలు, మున్సి పల్ కమిషనర్‌లు, రెవెన్యూ డివిజన్ అధికారి రవీందర్‌రెడ్డి తహసిల్దారులు, ఏఓ మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సోనియమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు



నవతెలంగాణ-జహీరాబాద్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీపీసీసీ నాయకులు వై.నరోత్తం పార్టీ నాయకులతో కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఎందరో బలిదానాలతో, సకల జనుల సమ్మెతో, తెలంగాణ తల్లి సోని యమ్మ దయతో ఏర్పడిందని.. ఈ సందర్భంగా సోనియమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ఏర్పడ్డ తెలంగాణలో.. ఈ పదేండ్ల కాలంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. ప్రజలు కలలు గన్న తెలంగాణ రాష్ట్రం కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి.నాగిశెట్టి, మండల కో ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్, బాబు, వినాయక్ రెడ్డి,మహ్మద్ యూసుఫ్,ఈశ్వర్,బాల్ రాజ్, యం.జైపాల్, సురేష్, శ్రీకాంత్, గఫార్,నిజామ్,చెంగల్ జైపాల్, టీం నరోత్తం అన్న అధ్యక్షులు సునీల్ కుమార్, రాజేందర్, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నలుగురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు



నవతెలంగాణ-మునిపల్లి

భూ వివాదంలో నలుగురిపై ఎస్సీ, ఎస్టీ అట్రా సిటి కేసు నమోదైంది. మునిపల్లి ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం, మేళాసంఘం గ్రామానికి చెందిన బ్రహ్మణపల్లి శివకుమార్, అదే గ్రామానికి చెందిన పెద్దగొల్ల నర్సింలుకు పక్కన పక్కన వ్యవసాయ పొలాలు ఉన్నాయి. అయితే వారి పొలాల మధ్య ఉన్న కాలువ (వాగు) విషయంలో గత రెండు రోజుల క్రితం గొడవైంది. దీంతో పెద్దగొల్ల నర్సింలతోపాటు కుమారులు పెద్దగొల్ల మొగులయ్య, రాములు, చంద్రయ్యలు శివకుమార్‌ను కులం పేరుతో అసభ్యంగా దూషించారు. అంతేకాకుండా దాడికి కూడా పాల్పడుతుండగా అతడు తప్పించుకున్నాడు. అక్కడే ఉన్న శివకుమార్ భార్య కిష్టమ్మ (మాదిగ)ను కులం పేరుతో దూషించడమే కాకుండా రాళ్లతో దాడి చేసి గాయపర్చారు. ఈ విషయమై కిష్టమ్మ భర్త శివకుమార్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా నలుగురి పై ఎస్సీ, ఎస్టీ అట్రా సిటి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

రాష్ట్రం ఏర్పడి పదేండ్లైనా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు



నవతెలంగాణ-సదాశివపేట

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు అవుతున్నా.. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరలేదని సీపీఐ పట్టణ కార్యదర్శి పి వినోద అన్నారు. శుక్రవారం రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగరవేసి ఆమె మాట్లాడారు. నిధులు, నీళ్ల, నియమాల కోసం నాడు ప్రజలు పోరాటం చేశారో.. నేడు అవే ప్రజలకు అందడం లేదన్నారు. రాష్ట్ర ఏర్పాటుతో కేవలం కేసీఆర్, ఆయన కుటుంబం బాగుపడిందని ఆరోపించారు. దళితులకు మూ డెకరాల భూమి రాలేదు, ఇంటికో ఉద్యోగం రాలేదు, ఔట్సోర్సింగ్ కార్మికులు పర్మినెంట్ కాలేదు, ఉచిత నిర్బంధ విద్య పత్తకే లేదని ఎద్దేవా చేశారు. మన హక్కులు మనకు రావాలంటే మరో మిలిటేంట్ పోరాటానికి సిద్ధం కాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు షఫీ అప్మా, ఎండి సాధిక్‌అలి, ముస్తఫా, పాండు, దత్తు, స్వామి, వీరయ్య, యాకుబలి, మోయిన్, దేవదాన్, పోశయ్య, రచన్న, పూలమా అన్సుజ, తుమ్మపూడి బుజ్జమ్మ, తస్లీమ్ నిర్మల భాయ్, లక్ష్మి, రాజమణి, సుప్రియ, రిహానవేగం, దేవి భాయ్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ జర్నలిస్టు మృతి



నవతెలంగాణ-ఝరాసంగం

మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు సిఎచ్ సంగన్న అనారోగ్యంతో హైదరాబాద్‌లోని వెల్నెస్ ఆసుపత్రిలో కొంతకాలంగా చికిత్స పొందుతున్నాడు. అయితే పరిస్థితి విషమించడంతో శుక్రవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఆయన గతంలో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. గమనిక, నమస్తే తెలంగాణ వంటి పత్రికలలో పని చేశారు. ఆయనకు ఇద్దరు కూతుర్లు, ఇద్దరు కుమారులు ఉన్నారు. శనివారం మధ్యాహ్నం ఝరాసంగంలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా ఆయన మృతి పట్ల వివిధ సంఘాల నాయకులు, అధికారులు పాత్రికేయులు సంతాపం వ్యక్తం చేశారు.



తెలంగాణ ఉద్యమ అమరవీరులకు నివాళ్లు


నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఉద్యమ అమరవీరులకు ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు జిల్లా కేంద్రంలోని ఐబీ వద్ద ఉన్న తెలంగాణ ఉద్యమ అమరవీరుల స్థూపానికి పుల మాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. తెలంగాణ లో అమరుల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలన కొనసాగుతున్నదన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజిలతో లక్షలాది నిరుద్యోగ యువత ఆశలను నిరాశలకు గురిచే స్తూ.. వాళ్లను మోసం చేస్తున్నదన్నారు. 2018 నుంచి ఇస్తామని చెప్పిన నిరుద్యోగ భృతి హామీ అమలుకు నోచుకో వడం లేదన్నారు. ఇక నైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేరవేర్చి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలన్నారు. అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 1969 తెలంగాణ ఉద్యమ కారులు ఆర్ సుభాష్ చందర్, శ్యామ్ రావ్,మొనయ్య, రాం తీర్థ్ ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్, సహ కార్యదర్శి శ్రీకాంత్, సాయి వరాల రాము, చంద్ర మోహన్ చారి సొన్నాయిల రాము తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పల్లెలు, పట్టణాల్లో..

ప్రగతి వెలుగులు

- దండగ అనే వ్యవసాయం పండగ అయింది
- ఇంటింటికి సంక్షేమ ఫలాలు
- దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ
- మంత్రులు మహమ్మద్ అలీ, హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్
- దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రులు







నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ పల్లె, పట్టణాలన్నీ ప్రగతి వెలుగులతో విరజిల్లుతున్నాయని.. నాడు దండగ అనే వ్యవసాయం నేడు పండగలా మారిందని రాష్ట్ర మంత్రులు మహమ్మద్ అలీ, హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్‌లు అన్నారు. శుక్రవారం దశాబ్ది దినోత్సవాల్లో భాగంగా సంగారెడ్డి జిల్లాలో రాష్ట్ర హెూం మంత్రి మహమ్మద్ అలీ, సిద్దిపేట జిల్లాలో రాష్ట్ర హార్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, మెదక్ జిల్లాలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాల వేసి.. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడారు. తెలంగాణ వచ్చిన తర్వాత.. అంతకు పూర్వం తెలంగాణ రాష్ట్రంతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా ఎలా ఉందనే విషయాన్ని గుర్తు చేశారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పలు అభి వృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. తెలంగాణ నేడు పసిడి పంటలతో విరజిల్లుతుందంటే కేసీఆర్ దార్శనికతనే కారణమన్నారు. కాళేశ్వరం లాంటి గొప్ప ప్రాజెక్టు నిర్మించడం ద్వారానే లక్షల ఎకరాలకు సాగునీరు అందుతున్నదన్నారు. తెలంగాణ అంతటా ధాన్యం రాశులు చూస్తుంటే కడుపు నిండుతున్నదన్నారు. ఉచిత కరెంటు ప్రాజెక్టుల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణ రైతుబంధు వంటి గొప్ప పథకాలు తెలంగాణకే సాధ్యమని కేసీఆర్ నిరూపించారన్నారు. వృద్ధులు, వికలాంగులు, వృత్తిదారులకు ఆసరా పింఛన్లు, ఆడపిల్లల పెళ్లిలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కానుకలు, గర్భిణీ స్త్రీలకు కేసీఆర్ కిట్టు, ప్రజలందరికీ ఉచిత నాణ్యమైన వైద్యం అందించడం ద్వారా తెలంగాణ దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. పచ్చటి తెలంగాణగా మార్చేందుకు హరితహారం లాంటి గొప్ప మహత్తర కార్యక్రమం కేసీఆర్ ఆలోచన నుంచి పుట్టిందన్నారు. పారిశ్రామిక ప్రగతి చూసి అనేక అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణకు రావడం జరుగుతుం దన్నారు. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాలు ఒకప్పుడు పాలకుల నిర్లక్ష్యానికి గురయ్యాయని.. తెలంగాణ వచ్చాక సర్వతోముఖాభివృద్ధికి సాధించడంలో ముందున్నాయన్నారు. సింగూరు జలాలను కారు పీడిత ప్రాంతమైన నారా యణఖేడ్ ప్రాంతాలకు తరలించేందుకు రూ.4,000 కోట్లతో సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టు పనులు జరుగుతు న్నాయ న్నారు. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్‌లో కూడా ప్రభుత్వ వైద్య కళాశాలు పెట్టడం గొప్ప విషయమన్నారు నాణ్యమైన వైద్యం అందించే విధంగా ప్రభుత్వాసుపత్రులను అత్యాధునిక ఆసుపత్రులుగా తీర్చిదిద్దినట్టు తెలిపారు. అలాగే వృత్తిదా రులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఉచిత గొర్రెల పంపిణీ, చేపల పంపిణీ వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. దళితబంధు పథకం దళితులు పారిశ్రామికంగా, ఆర్థికంగా ఎదిగేందుకు ఎంతో దోహదపడుతున్నదన్నారు. జాతీయ రహదారులతో పాటు రాష్ట్రస్థాయి రహదారులూ అభివృద్ధి చెందాయన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో 2014 ముందు ఉన్న పరిస్థితి ప్రస్తుతం లేదన్నారు. నేడు గణనీయమైన అభివృద్ధి సాధించడంతో పాటు పారిశ్రామిక రంగాలు కూడా బలోపేతం అయ్యాయన్నారు. దళితులు, గిరిజనులు, బీసీలు ఆర్థికంగా, సామాజికంగా ఎంతో అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నదన్నారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాలో వేలాది వేలాది ఎకరాల పోడు భూములను గిరిజనులకు హక్కు కల్పిస్తూ కేసీఆర్ మాత్రమే నిర్ణయం తీసుకున్నారన్నారు. గత పాలకుల వైఫల్యం వల్ల పల్లెలు పట్టణాలు అభివృద్ధికి ఆమడ దూరాన ఉండేవని.. కానీ తెలంగాణ ఏర్పడ్డాక 500 జనాభాకు ఒక గ్రామ పంచాయతీ చొప్పున ఏర్పాటు చేయడం స్వయం పాలనకు మరింత దోహదపడిందన్నారు. కొత్త జిల్లాలు కొత్త ఆర్డీఓ మండల కార్యాలయాలు ఏర్పాటు చేయడం వల్ల అధికార వికేంద్రీకరణ జరిగి ప్రజలకు పరిపాలన సౌలభ్యం లభించిందన్నారు. పాలనలో సాధించిన ప్రగతిని నెమరు వేసుకుంటూ దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న తెలం గాణ ప్రభుత్వం రాబోయే కాలంలో మరింత ప్రగతిని సాధించేందుకు అంకితభావంతో ముందుకు సాగుదామన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా జిల్లాల జెడ్పీ చైర్మెన్లు, కలెక్టర్లు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రగతికి ప్రజల నీరాజనాలు

- వంటేరు సేవలు భేష్
- రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర ప్రగతికి ప్రజలు నీరాజనాలు పడుతున్నారని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ భాగంగా తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్‌లో వికలాంగులకు మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ద్విచక్ర వాహనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సాధన కోసం ఎన్నో ఉద్యోగాలు ప్రాణ త్యాగాలకు వెనకాడని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరంగా కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తాము ఉన్నామని గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఉద్యమంలో ఎక్కడున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకొని రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరంగా శ్రమిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ గోసను ప్రజలు వెల్లబోశారని గుర్తు చేశారు. రాష్ట్రం సాధించుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఆర్థికంగా సామాజికంగా ఆదుకోవడానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గజ్వేల్ నియోజ కవర్గం ఉదాహరణకు తీసుకుంటే 2014 ముందు గజ్వేల్ ఎలా ఉండే.. తర్వాత ఎలా ఉందదని ఆయన ప్రశ్నించారు. గజ్వేల్ అభివృద్ధి చూసి తాము గజ్వేల్ లో ఉన్నామా అంటూ ప్రజలు చాలామంది చర్చించుకోవడం కనిపించిందన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో ఉన్న తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటున్నారని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సందర్భంగా దివ్యాంగులకు ఇంత పెద్ద కార్యక్రమాన్ని ప్రతాప్ రెడ్డి నిర్వహించడం తనకు సంతోషంగా ఉందన్నారు. ప్రతాప్ రెడ్డి మంచి నాయకుడిని ప్రజల మన్నలు పొందిన నాయకుడని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా అనేక కార్యక్రమాలు చేపట్టిన ప్రతాప్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా వికలాంగులకు మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని అభినందించారు. దశాబ్దాల ఉత్సవాలు ఈనెల 22 తేదీ వరకు ప్రభుత్వం సూచించిన విధంగా విజయవంతం చేయాలని ఆయన కోరారు. గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు అందించిన పథకాలు ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గ్రామంలో ఏదో ఒక కార్యక్రమాన్ని చేపట్టి తెలంగాణ రాష్ట్ర ప్రగతిని ప్రజలకు వివరించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి దేశానికి ది కూచుగా మారాలని ఆయన అన్నారు. అనంతరం తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి అగ్రగామిగా నిలిచిందన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాలు 22 రోజులపాటు ప్రజలకు వివరించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్య వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో కేసీఆర్‌తో పాటు మంత్రి హరీష్‌రావు ప్రత్యేక దృష్టి పెట్టడం వల్లే దేశంలోనే గజ్వేల్ ఒక గుర్తింపు పొందిందని తెలిపారు. రైతు బంధు, రైతు బీమా, రుణమాఫీ, కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్, డబుల్ బెడ్ రూమ్ తదితర అభివృద్ధి పనులతో పాటు మనోహరాబాద్ నుండి సిద్దిపేట వరకు రైల్వే లైన్ పూర్తి కావస్తుందని అదేవిధంగా గజ్వేల్ రింగ్ రోడ్డు చివరి దశలో ఉందని ఈ అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్, ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి పంగ మల్లేశం, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు నవాజ్, గజ్వేల్ నియోజకవర్గం లోని పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



కూలిబంధు పథకాన్ని ప్రవేశపెట్టాలి

- 200 రోజుల పని.. రూ.600 కూలి ఇవ్వాలి
- పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్



నవతెలంగాణ-సదాశివపేట

కూలీలను ఆదుకోవడానికి 'కూలిబంధు' పథకాన్ని ప్రవేశపెట్టాలని.. ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి 200 రోజుల పని, రోజు కూలి రూ.600 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సదాశివపేట మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం నందికంది, గొల్లగూడెం, వెల్టూర్ గ్రామాల ఉపాధి పని ప్రదేశాల్లో ఆ బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు మాట్లాడుతూ.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో తొక్కుతున్నాయని, పేదలకు వరం లాంటి పనిని దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు అయిన టెంటు, మంచినీళ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు వెంటనే సమకూర్చాలని, ప్రతి కూలీకి పనిముట్లను, సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలన్నారు. రూ.10 లక్షల జీవిత బీమా పథకాన్ని కూలీలకు అమలు చేయాలని, రైతుబంధు మాదిరిగా కూలీలకు కూడా కూలి బంధుపథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. మండల ప్రధాన కార్యదర్శి టి.ఏషోబు మాట్లాడుతూ.. ప్రతి వారానికి ఒకసారి కూలీ డబ్బులు ఇవ్వాలని, సంవత్సరంలో 200 రోజుల పని దినాలు, రోజు కూలి రూ.600కు పెంచాలన్నారు. ఉపాధి హామీని రక్షించుకునేందుకు జూన్ 5న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించ తలపెట్టిన ధర్నాలో పెద్ద ఎత్తున కూలీలు పాల్గొని కూలీల హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంజీవరావు, కిషోర్, అనిల్, రమేష్, భరత్, కాజమ్మ ,భారతమ్మ, పద్మమ్మ, సంజీవులు, రాజారావు, నర్సింలు, రాములు, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో అవతరణ దినోత్సవం



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయం సంగారెడ్డి లో ఎస్పీ రమణ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అవతరించి తొమ్మిదేండ్లు పూర్తి చేసుకొని, పదో వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన తొమ్మిదేండ్లలో సాధించిన ప్రగతిని స్మరించుకోవాలనే ఉద్దేశ్యంతో మూడు వారాలపాటు దశాబ్ది ఉత్సవాలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోలీస్ శాఖను మరింత పటిష్ఠం చేయలనే ఉద్దేశంతో ఇన్నోవా, బొల్లరో వంటి ఎస్.యు.వి వాహనాలు, ప్రతి పోలీస్ స్టేషన్‌కు మోటార్ సైకిల్లును అందించడం జరిగిందన్నారు. ఎక్కువ సంఖ్యలో పోలీస్ రిక్రూట్మెంట్ చేస్తూ, పదోన్నతులు కల్పించడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ లో ఉన్న మనందరం కూడా మన వంతు కృషి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని, దశాబ్ది ఉత్సవాలను గణంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఉషావిశ్వనాథ్, డిఎస్పి రవీందర్ రెడ్డి, ఎ.ఆర్. డి.ఎస్.పి జనార్ధన్, ఎస్.బి ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ రమేష్, డిపిఓ సూపరైంట్ వెంకటేశం, అశోక్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ బ్యాంకులో ఉత్సవాలు..

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సంగారెడ్డి డీసీసీబీ బ్యాంకులో డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం జెండా ఎగురవేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం బ్యాంకు సిబ్బందితో రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్నారు.



జోరుగా ఉపాధిహామీ పనులు

- పని ప్రదేశంలో తాగునీటి వసతి కల్పించాలి
- కార్మికులకు అందుబాటులో మెడిసిన్ కిట్లు ఉంచాలి



నవతెలంగాణ-దుబ్బాకరూరల్

దుబ్బాక మండలంలోని పద్మనాభునిపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు జోరుగా సాగుతున్నాయి. ఒకరోజు 135 మంది కూలీలు పనులకు హాజరవుతున్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు పూర్తైన నేపథ్యంలో కూలీలు ఉపాధి పనుల వైపు పెద్ద ఎత్తున దృష్టి సారించారు. నిత్యం పనులు చేస్తూ ఉపాధి పొందుతూ జీవనం గడుపుతున్నారు

నెలకు ఉపాధి కార్మికులకు రూ.11,13,750 ఆదాయం

ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామాల్లో లెవలింగ్, ఎంబ ట్యాగ్, హరితహారం, క్రీడా ప్రాంగణం, నర్సరీ ,పార్క్, ప్లాంటేషన్‌తో పలు రకాల పనులు గ్రామస్తులు ఉపాధి పనులు చేస్తూ... సగటు ఒకరోజున 275 పొందుతుండగా... నెలకు రూ.11,13,750 వారి ఖాతాలో జమ అవుతున్నాయి. ఇక పని ప్రదేశంలో అన్నిరకాల వసతులు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు, నిర్వహకులు చెబుతు న్నారు. ప్రతి ఏటా ఎండాకాలంలోనే అత్యధికంగా ఉపాధి పనులు చేస్తుంటారు. అయితే దేశంలో తెలంగాణ రాష్ట్రం ఎక్కువగా వరి, ఇతర పంటల సాగు కాగా.. కూలీలకు వ్యవ సాయ పనులే పుష్కలంగా లభించాయి. రాష్ట్రంలో సగటున రోజుకు 12 లక్షల మంది ఉపాధి పనులకు వెళ్తున్నారు. ఒక్కో కూలీకి సగటున రూ.174 వరకు చెల్లిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. రాష్ట్రంలో కూలీల కోసం ప్రస్తుతం 4.92 లక్షల పనులను గ్రామీణాభివృద్ధి శాఖ సిద్ధం చేసి ఉంచింది. వీటిలో 4.76లక్షల పనులు కొనసాగుతున్నాయి.

ఉపాధి హామీ పథకం సద్వినియోగం



గ్రామంలోని నిత్యం 135 మంది 100 రోజుల ఉపాధి హామీ పనులను వినియోగించుకుంటున్నారు. 10 మందిని కలిపి ఒక గ్రూప్ గా ఏర్పాటు చేసి రోజుకు అందరికీ పని కల్పిస్తున్నాం. పని ప్రదేశంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఉపాధి పొంది ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.అధికారుల చొరవతోనే ప్రజలు ఈ పనులపై శ్రద్ధ వహిస్తున్నారు

- కనకయ్య, ఫీల్డ్ అసిస్టెంట్

పని చేసి పైసలు తీసుకుంటున్నాం

గ్రామంలో పలు రకాల పనులను ఉపాధి హామీ పథకం ద్వారా చేస్తు న్నాం. గ్రామ సుందరీకరణకు అభివృద్ధి భాగస్వామ్యలమవుతున్నాం. పల్లె ప్రగతితో గ్రామంలో మంచి వాతవరణం నెలకొంది. రోజు ఉపాధి హామీ పనులు చేస్తూ పైసలు తీసుకుంటున్నాం. ఉపాధి హామీ పనిని వ్యవసాయానికి అనుసంధానం చేయడంతో అందరికీ పని దొరుకుతుంది. ఈ నిర్ణయంతో రైతుల ఖర్చు తగ్గనుంది.ప్రతి ఒక్కరూ ఉపాధి పనిపై ఆసక్తి చూపుతున్నారు.

- ఉపాధి కార్మికులు, పద్మనాభునిపల్లి



టీజేఏసి ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి

టీజేఏసీ సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నటరాజ్ థియేటర్ దగ్గర ఉన్న తెలం గాణ దీక్షా స్థల్ వద్ద టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమరుల, ప్రజల ఆకాంక్షాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలన లేదన్నారు. సకల జనుల ఉద్యమంతో వచ్చిన తెలంగాణలో ప్రజాస్వామ్య బద్ధ పాలన జరగటం లేదన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్య , సామాజిక చైతన్యం కోసం ప్రజా హక్కుల పరి రక్షణ కోసం మరో ఉద్యమం చేయడానికి మేధావులు, ప్రజా సంఘాలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ బహుజన సంఘాల నాయకులు కుమ్మరి సాయిలు, అనంతయ్య, ఎం.జి అన్వార్, శ్రీధర్ మహేంద్ర,ఆర్ లక్ష్మి, రాజు, సురేష్, మానయ్య, బందేన్న గౌడ్ సజ్జద్ ఖాన్, మహేష్ కుమార్, సాయి, చంద్ర మోహన్ చారి, పోచయ్య,ఇమ్మాయా,రాము అరుణ శ్రీకాంత్ తదితర్లు పాల్గొన్నారు.

ఊరడమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న విగ్రాం శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణల-మనూరు



మండల పరిధిలోని పులుకుర్తి గ్రామంలో గత ఐదు రోజుల నుంచి ఊరడమ్మ వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరుగుతున్నది. కాగా నిర్వాహకుల ఆహ్వానం మేరకు కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, విగ్రాం రామ గౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మెన్ విగ్రాం శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం హాజరై అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పులుకుర్తి గ్రామ స్థులు మహిపాల్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, విట్టల్ రెడ్డి, సంగారెడ్డి మోహన్ రెడ్డి, బాలు, శంకర్ టీచర్, పుల్లారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజగౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మన్వార్ ఖురిశీ, జిన్నా, అశోక్ శంకర్ గౌడ్, అహ్మద్, నాగరాజ్, క్రిష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 14

సంగారెడ్డి

శనివారం 03 జూన్ 2023

జహీరాబాద్‌లో కళ తప్పిన ఆవిర్భావ ఉత్సవాలు..

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్‌లోని వివిధ కార్యాలయాల్లో పాలక మండళ్ల లేకపోవడంతో అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని మాజీ చైర్మెన్లు, కౌన్సిలర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, చైర్మెన్లు నిరసన వ్యక్తం చేశారు. ఏ కార్యాలయంలో కూడా కార్యాలయ సిబ్బంది పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పూర్తిస్థాయిలో పాల్గొనక పోవడంతో రాష్ట్ర అవతరణ ఉత్సవాలు కళతప్పి పోయాయి. మున్సిపల్ కమిషనర్ తమను అగౌరవపరుస్తున్నారని మాజీ కౌన్సిలర్లు చైర్మన్లు అసహన వ్యక్తం చేశారు. పతాక ఆవిష్కరణ అనంతరం కమిషనర్‌తో వారు వాగ్వివాదానికి దిగారు. క్యాంపు కార్యాలయంలో సైతం జెండావిష్కరణ కార్యక్రమానికి కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరు కాకపోవడంతో ఈ కార్యక్రమాలన్నీ వెలవెలబోయి. ఆర్డీవో కార్యాలయంలో సిబ్బంది మాత్రమే పాల్గొని.. స్థానిక ప్రజాప్రతినిధులు మిగతా శాఖల అధికారులు ఎవరు కూడా పాల్గొనకపోవడం చర్చనీయాంశంగా మారింది. పలు ప్రభుత్వ కార్యాలయాల నుంచి తమకు ఆహ్వానాలు అందకపోవడంతోనే జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొనలేకపోతున్నామని మాజీ ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రోటోకాల్ పాటించడంలో నిబంధనలను పాటించాలన్నారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




పద్మమ్మ అంత్యక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని ముంగి గ్రామా నికి చెందిన పద్మమ్మ మృతి చెందింది. కాగా మృతురాలి కుటుం బాన్ని శుక్రవారం జహీరాబాద్ ఎమ్మెల్యే కే.మాణిక్‌రావు పరామర్శించి.. పద్మమ్మ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంతకుముందు మండల బీఆర్ఎస్ నాయకుడు ముంగి షకీల్ పద్మమ్మ మృతి చెందడంతో వారి క్రైస్తవ సంఘంకు రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న జెడ్పీటీసీ, ఆత్మ చైర్మెన్

నవతెలంగాణ- కల్హేర్



మండల పరిధిలోని అలీఖాన్‌పల్లి గ్రామానికి చెందిన రామవత్ జయరాం నాయక్ కూతురు వివాహం శుక్రవారం స్వగ్రామంలో జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి కల్హేర్ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, నారాయణఖేడ్ నియోజకవర్గ ఆత్మ చైర్మెన్, కల్హేర్ మండల పార్టీ అధ్యక్షులు రామవత్ రామ్ సింగ్‌తో కలిసి హాజరై వధువు వరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణాపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మెన్ రామ్ రెడ్డి, అలికాం పల్లి తండా సర్పంచ్ తనయుడు రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

టీ.బి రోగికి న్యూట్రిషన్ ఫుడ్ కిట్ అందజేత



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణానికి చెందిన టి.బి వ్యాధిగ్రస్తుడు నర్సింలుకు జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక డి.యన్.రెడ్డి ఆసుపత్రి ఆవరణ లో శుక్రవారం లయన్స్ క్లబ్ డయా బెటిస్ డిస్ట్రిక్ట్ చైర్మెన్ డాక్టర్ కె. అనంత రెడ్డి చేతుల మీదుగా న్యూట్రిషన్ ఫుడ్ కిట్టును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగంగా టీ.బీ వ్యాధిగ్రస్తులకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామన్నారు. వారి ఆరోగ్యం కుదుట పడేవరకు ఫుడ్డు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మెన్ ఆకుల రాంబాబు, సభ్యులు గడ్డమీది సంతోష్, జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నర్సింలు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



నవతెలంగాణ-హత్నూర

మండల పరిధిలోని దౌల్తాబాద్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో 9.8 మార్కులు సాధించిన విద్యార్థులకు సర్పంచ్ కొన్యాల వెంకటేశం ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దే ఘనత ఉపాధ్యాయులపైనే ఉన్నదన్నారు. ప్రతి సంవత్సరం పదో తరగతిలో ప్రతీఒక్క విద్యార్థి ఉత్తీర్ణుడవ్వడానికి ఎంతగానో కృషి చేసిన ఉపాధ్యాయుల బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కొన్యాల సతీష్, గ్రామ కమిటీ అధ్యక్షులు అజ్మత్ అలీ, ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, గ్రామ పెద్దలు పాముల శ్రీనివాస్, లక్ష్మణ్ గౌడ్, సాయి, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత



నవతెలంగాణ-సదాశివపేట

ఇటీవలే విడుదలైన 2023 ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి ర్యాంకులు సాధించిన సదాశివపేట పట్టణంలోని ఉజ్వల కళాశాల విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని బీజేపీ రాష్ట్ర నాయకుడు శివరాజ్ పాటిల్ శుక్రవారం ప్రతిభా పురస్కారాలు అందించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతిఒక్కరు బాగా చదివి కళాశాలకు ఆలాగే తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురా వాలన్నారు. వివిధ పోటీ పరీక్షల్లో రాణించి కళాశాలకు మంచి గుర్తింపు తేవాల న్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అంబదాస్, రాష్ట్ర నాయ కులు సారా కృష్ణ, సత్యనారాయణ, శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్, కళాశాల కరస్పాండెంట్ పోల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

పసుపు కుంకుమ, బొట్టుతో రైతులకు ఆహ్వానం

నవతెలంగాణ-హత్నూర



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా హత్నూర క్లస్టర్ పరిధిలోని అన్ని గ్రామాల్లో రైతు దినోత్సవంలో పాల్గొనాలని రైతులకు పసుపు కుంకుమ బొట్టు పెట్టి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఏఈఓ స్రవంతి మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న రైతులు అధిక సంఖ్యలో పాల్గొని రైతు దినోత్స వాన్ని పండగ వాతావరణం జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పన్యాల సర్పంచ్ శ్వేత బుచ్చిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి ఐబి వద్ద గల అమరవీరుల స్థూపానికి బీజేపీ సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్ పాండే, 1964-2014 సంగారెడ్డి సదాశివపేట్ తెలంగాణ అమరవీరుల స్వాతంత్ర్య వీరుల కమిటీ సభ్యులు కలిసి అమరవీరుల స్థూపానికి ఘన నివాళి అర్పించారు. రాజేశ్వరరావు దేశ్ పాండే తెలంగాణ పోరాట స్వాతంత్ర యోధులను శాలువతో తప్పి సత్కరించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు దేశ్పాండే మాట్లా డుతూ.. ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అమరవీరుల స్థూపం చుట్టూ బీ ఆర్ఎస్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి అమరవీరులను, తెలంగాణ ప్రజలను అవమానపరిచారన్నారు. తెలంగాణ యువత, ఉద్యోగులు, కార్మికులు ప్రజలందరూ పోరాడి తెచ్చుకున్నది తెలంగాణ అన్నారు. నీళ్ల, నిధులు, నియామకాలతో ఏర్పడిన తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా తెలంగాణ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు సుభాష్, రమేష్, సుధాకర్ గౌడ్, బీజేపీ నాయకులు రాములు, నాగరాజ్, పాపయ్య, శ్రీనివాస్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నేడు పెద్దమ్మ గూడెంలో నవగ్రహ ఉత్సవాలు

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పెద్దమ్మ గూడెం గ్రామంలో ఐదు రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన ఉత్సవాలు నేటి(శనివారం) నుంచి ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు, గ్రామస్థులు తెలిపారు. లింగమయ్య, బొడ్రాయి, ఊరడమ్మ నవగ్రహాల విగ్రహ ప్రతిష్టాపన, బోనాల ఉత్సవాలు ఈ ఉత్సవాలలో భాగంగా రోజువారి కార్యక్రమాలుగా కొనసా గుతాయన్నారు. ఉత్సవాల నిర్వహణకు, విగ్రహాల ఏర్పా టుకు, అన్నదాన కార్యక్రమాలకు, ఇతరత్రా అన్ని రకాల సౌకర్యాలు కల్పనకు కృషి చేసిన వారందరూ ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు దశాబ్ది వేడుకల్లో భాగంగా మొదటి రోజు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పంచాయతీల్లో, రైతు వేధికల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఎమ్మెల్యేలు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. కాగా 21 రోజుల పాటు సాగే దశాబ్ది ఉత్సవాల్లో ప్రతీ ఒక్కరినీ భాగస్వామ్యం చేయాలని పలువురు పిలుపు నిచ్చారు. కాగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన నేడు రైతు దినోత్సవాన్ని చేపట్టనున్నారు.

నవతెలంగాణ-రామచంద్రాపురం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్క రించుకుని.. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని జిహెచ్ ఎంసి కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ రెడ్డి, పుష్పా నగేష్, మాజీ కార్పోరేటర్ అంజయ్య, డిప్యూటీ కమిషనర్ బాలయ్య, బి ఆర్ ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు గోవింద్, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

జోగిపేట : తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలను అందోలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆయా మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాల ముందు అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు. నియోజకవర్గ కేంద్ర మైన జోగిపేట పట్టణంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేశారు. పట్టణంలోని తహశీల్దార్, ఎంపీడీవో, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు.

గుమ్మడిదల : మండల పరిధిలోని గుమ్మడిదల, అన్నారం, దోమడుగు, బొంతపల్లి, వీరన్న గూడెం, మంబాపూర్, నల్లవల్లి, కొత్తపల్లి, నాగిరెడ్డి గూడెం, అనంతరం కానుకుంట, రామ్ రెడ్డి బావ్, వీరారెడ్డిపల్లి, గ్రామపంచాయతీలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి, అబ్దుల్ కలాం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. అన్నారం సర్పంచ్ మేడిపల్లి మురళీ పాలకవర్గంతో కలిసి పంచాయతీ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జాతీయ జెండావిష్కరణతో ఉత్సవాలు ప్రారంభమై అమరులను స్మరిస్తూ ముగుస్తాయన్నారు. అధికారుల సమన్వయంతో పండుగ వాతావరణంలో కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గడిచిన తొమ్మిదేండ్లలో తెలంగాణ రాష్ట్రం అద్భుత ప్రగతిని సాధించి.. సీఎం కేసీఆర్ సారథ్యంలో దేశానికే తెలంగాణ దిక్సూచిగా నిలిచిందన్నారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు గ్రామలలో శరవేగంగా జరుగుతున్నాయన్నారు. 20 రోజులు జరిగే కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో చంద్రశేఖర్, వివిధ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండలంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, జిన్నారం పోలీస్ స్టేషన్, వ్యవసాయ శాఖ కార్యాలయం, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కేంద్రాలు, స్థానిక పాఠశాలలు, కళాశాలలు, ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్, పశువైద్యశాల కేంద్రం, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, జిన్నారం గ్రామపంచాయతీ కార్యాలయం, స్థానిక శాఖ గ్రంథాలయం, బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, ఇతర పార్టీల కార్యాలయాల వద్ద, స్థానిక యువజన సంఘాలు, వివిధ సంస్థల వద్ద జాతీయ జెండాలను ఎగరవేసి సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. దశాబ్ది ఉత్సవ వేడుకల్లో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు, దమ్మాగోని రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గంగు రమేష్, జిన్నారం మండల తాసిల్దార్ దశరథ్ సింగ్ రాథోడ్, జిన్నారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాములు, శ్రీనివాస్, జిన్నారం గ్రామపంచాయతీ సర్పంచ్ అంత రెడ్డి గారు లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ నీలం సంజీవ, ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్, జిన్నారం సీఐ వేణు కుమార్,ఎస్ఐ విజయరావు, డిప్యూటీ తాసిల్దారు సతీష్, లైబ్రేరియన్ తారా సింగ్,వ్యవసాయ శాఖ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో 10 ఏండ్లల్లో ఎంతో అభివృద్ధి..



నవతెలంగాణ-జోగిపేట

సీఎం కేసీఆర్ పాలనలో పదేళ్లలో ఎంతో అభివృద్ధి జరిగిందని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై పది సంవత్సరాలైన సందర్భంగా ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద జాతీయ జెండాలను ఎగరవేసి విలేకరులతో మాట్లాడారు. గత 70 ఎండ్లుగా వివక్షతకు గురైన తెలంగాణను సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో సాధించుకోవడం జరిగిందన్నారు.రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాల్లో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. అమరుల ఆశయాలు, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.

న్యాల్‌కల్ : రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామపంచాయతీల్లో, రైతు వేదికల వద్ద జెండా ఆవిష్కరించారు. హద్నూర్ పోలీస్ స్టేషన్‌లో, మండల తహసిల్దార్ కార్యా లయంలో ఇంచార్జ్ తహశీల్దార్ మునిరోద్దీన్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అంజమ్మ, ఎంపిడిఓ వెంకట్ రెడ్డి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేష్, హద్నూర్ ఎస్సై వినయ్ కుమార్, జెడ్పీటీసీ స్వప్న భాస్కర్ ఎంపీపీ అంజమ్మ, సొసైటీ చైర్మన్ జగన్నాథ్ రెడ్డి, సిద్ది లింగయ్య స్వామి, నరసింహారెడ్డి, రాజ్ కుమార్, షకీల్ , పోలీసులు సిబ్బంది సుధాకర్, శివ, విజయ్, రాజు, ఆయా గ్రామాల్లో సర్పంచులు శివ శంకర య్యస్వామి, ఏఈవోలు సన్నిత్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శులు , ప్రజలు పాల్గొన్నారు.

ఐడిఏబొల్లారం : తెలంగాణ రాష్ట్ర అవతరన దినోత్సవ వేడుకలను శుక్రవారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి హెల్త్ సెంటర్, ప్రభుత్వ పాఠశాల, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన 21 రోజుల దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

కల్హేర్ : మండల కేంద్రమైన కల్హేర్, సిర్గాపూర్ మండలాల తోపాటు వివిధ గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో ఎంపీపీ జార మహిపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ రాఘవరెడ్డితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రమైన కల్హేర్ లో ఎంపీపీ గుర్రపు సుశీల అంజయ్య, జెడ్పీటీసీ నరసింహారెడ్డి, తహసిల్దార్ నాగేశ్వరరావుతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. బాచేపల్లి సొసైటీ కార్యాలయం ఎదుట రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని సొసైటీ చైర్మన్ సంగారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన నిజాంపేటలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మండల వైద్యాధికారి డాక్టర్ రాహుల్ చౌహాన్ జాతీయ జెండా ఆవిష్కరించారు. మండలాలలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి.. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు సుజాత, సంగ్రామ్, డిప్యూటీ తహసీల్దార్ పాషా, జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ మండల కో ఆప్షన్ సభ్యులు గాని, ఆర్ఐ ప్రమోద్, సర్పంచులు కిష్టారెడ్డి లక్ష్మీ బాలయ్య స్వప్న శంకరయ్య స్వామి, పద్మ బాపూజీ, మండల స్థాయి అధికారులు, సొసైటీ సీఈవో విటల్ రెడ్డి, వైద్య సిబ్బంది, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు,

రాష్ట్ర అవతరణంతోనే అభివృద్ధి సాధ్యమైంది..



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడంతోనే ఎంతో అభివృద్ధి సాధ్యమైందని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జహీరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ సంబురాల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు మెంబర్ షేక్ ఫరీద్, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సయ్యద్ మోహివుద్దిన్, కేతకీ ఆలయ చైర్మన్ నీల వెంకటేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ లు మంకల్ సుభాష్, మురళి కృష్ణ గౌడ్, అల్లాడి నర్సింహులు, ముత్యాల చందు, ఇప్పెపల్లి పిఎసిఎస్ చైర్మన్ దాసరి మచ్చందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, పట్టణ మహిళ అధ్యక్షురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

కంది : మండల కేంద్రంలో సబ్-రిజిస్టర్, తహసీల్దార్, ఎంపిడిఓ తదితర ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల్లో రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ లక్ష్మి, ఎంపీడీఓ విశ్వప్రసాద్, సబ్ రిజిస్టర్ అధికారి లక్ష్మణ్ గౌడ్, గౌస్ బాబా, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాలకవర్గ సభ్యులతో కలిసి ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర అవతరణతో పాటు దశాబ్ది ఉత్సవాలను జరుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. 21 రోజులపాటు మున్సిపాల్టీలో నిర్వహించే దశాబ్ది ఉత్స వాల్లో ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హత్నూర : మండలంలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు వావిలాల నర్సింలు మాట్లాడుతూ.. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 100 సంవత్సరాల అభివృద్ధి జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశాపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీవో శారదా దేవి, ఎంపీఓ సువర్ణ, పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, ప్రాథమిక సహకార సంఘం చైర్మెన్ దుర్గారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల అధికారులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ నవీన్ కుమార్ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లోడి జయమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. అంతకుముందు పట్టణంలోని అమరవీరుల స్థూపాల వద్ద పూల మాలలు వేసి అమరులను స్మరిస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తొంట యాదమ్మ స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, ఇంద్ర మోహన్ గౌడ్, చౌదరి ప్రకాష్, విద్యాసాగర్ రెడ్డి, గుండు రవి, శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఎంపీడీవో పూజ, బీఆర్ఎస్ పట్టణ మరియు మండల అధ్యక్షులు మల్లన్న,ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లి గుండ్ల వీరేశం, యువత అధ్యక్షుడు ప్రేమ్, మైనారిటీ నాయకులు మోబీన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు కోడూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : మండల పరిధిలోని గోటిలగుట్ట గ్రామ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను గ్రామసులకు తెలియజేస్తూ.. దశాబ్ది ఉత్సవాల లోగోతో కూడిన బ్యానర్‌తో ర్యాలీ చేపట్టారు.. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే. గణేష్‌రావు, గోటిలగుట్ట పాఠశాల ఎస్ఎంసి సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు, సహ ఉపాధ్యాయులు లక్ష్మణ్, అంగన్వాడి టీచర్ దేవి బాయ్ పాల్గొన్నారు.

మనూర్ : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భముగా జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయ వద్ద, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సర్పంచ్లు ప్రజలు పాల్గొన్నారు.

మునిపల్లి : రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పుం స్కరించుకుని మండలంలోని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివకుమార్, ఎంపీ డీఓ కార్యాలయంలో ఎంపీపీ శైలజ, ప్రాథమిక ఆరోగ కేంద్రంలో డాక్టర్ సంధ్యారాణి, మునిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ రమేష్‌తోపాటు ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగుర వేశారు. ఎంపీడీఓ హరినందన్ రావు, ఎంపీడీఓ కార్యాలయ పర్యవేక్షకులు రామలింగం, పీఏసీఎస్ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నాయకులు శివశంకర్, ఆనంద్ రావు పాల్గొన్నారు.

స్వరాష్ట్రంతోనే అభివృద్ధి ఫలాలు..



స్వరాష్ట్రంతోనే ఎన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయో ప్రజలందరికీ తెలుసని ఇంచార్జ్ ఆర్డిఓ షబానాబి అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసులతో గౌరవ వంద నాన్ని స్వీకరించి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మల్లారెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జె స్వామి, సీడీసీ కార్యాలయంలో చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో డిప్యూటీ మహమ్మద్ సాబీర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుమతి, జహీరాబాద్ పోలీస్ స్టేషన్లో డీఎస్పీ విరఘు, సీఐ కార్యాలయంలో సిఐ తోట భూపతి ఆర్టీసీలో డిఎం గోపికృష్ణ, కమ్యూనిటీ వైద్యశాల సుపరింటెండెంట్ డాక్టర్ శేషు, మార్కెట్ కమిటీలు కార్యదర్శి, డిటిఓ కార్యాలయంలో డిటిఓ శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ కార్యాలయంలో ఆయా శాఖల డిప్యూటీలు జెండాలను ఆవిష్కరించారు.



సదాశివపేట



మునిపల్లి



రామచంద్రాపురం



కల్హేర్



అమీన్‌పూర్



కంది



గుమ్మడిదల



ఐడిఏబొల్లారం



ఐడిఏబొల్లారం



కొండాపూర్



జిన్నారం



న్యాల్‌కల్



హత్నూర



మనూర్

సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-హత్నూర



మండలంలోని దౌల్తాబాద్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. అనంతరం టీపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం.ఏ.హకీమ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం నీళు, నిధులు, నియామకాలు సాధించాలనే నినాదంతో ఏర్పడిందని.. అయితే రాష్ట్రంలో మాత్రం కల్వకుంట్ల కుటుంబంలో మాత్రమే ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఉద్యమాలు చేసి కుటుంబాలు చిన్నభిన్నం చేసుకున్న వారిని పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఏ ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ వేయకపోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కిష్టయ్య, స్థానిక సర్పంచ్ కొన్యాల వెంకటేశం, యువజన కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు రియాజ్ అలీ, కాంగ్రెస్ నాయకులు, మహిపాల్ రెడ్డి, నాగారం నర్సింలు,భాస్కర్ రెడ్డి, శ్రీను నాయక్, ప్రసాద్, సజ్జద్, ఈశ్వర్, యువజన కాంగ్రెస్ నాయకులు, కమలాకర్, వలిగారి సాయి కుమార్ , కనుకుంట నర్సింలు పాల్గొన్నారు.

సదాశివపేట : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సదాశివపేట పట్టణంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మరియు సోనియా గాంధీకే దక్కుతుందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత పాలన చేస్తున్నదన్నారు. కేసీఆర్ పాలనకు చమర గీతం పడే రోజులు దగ్గరలో ఉన్నాయని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ నాగరాజు గౌడ్, సీనియర్ నాయకుడు కంది కృష్ణ, రాఘవేందర్, పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆకుల శోభ, కళావతి, మానెమ్మ, రాములు గౌడ్, ముస్తఫా, కరీం, వీరన్న స్వామి, జగదీష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





కుక్కల దాడిలో కొండగొర్రె మృతి



నవతెలంగాణ-నార్సింగి : కుక్కల దాడిలో కొండ గొర్రె మృతి చెందిన సంఘటన నార్సింగి మండల కేంద్రంలో జరిగింది. స్థానిక వార్డు సభ్యుడు జమీర్ ఖురేషి శుక్రవారం ఉదయం తన పశువుల కోసం అటుగా వెళుతుండగా కందరి భూపాల్ పొలంలో కొండ గొర్రె మృతి చెందిన విషయం గమనించి వల్లూరు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బలరాంకు పొలం దారుడు కందారి భూపాల్ కి తెలియ పరిచాడు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బలరాం సంఘటన స్థలానికి చేరుకుని కొండ గొర్రె మృత దేహన్ని స్వాధీన పరుచు కున్నారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బలరాం మాట్లాడుతూ నార్సింగి గ్రామం వల్లూరు, సంకాపుర్ ఫారెస్ట్ రేంజ్‌కి దగ్గరగా ఉండడం వలన, వేసవి కాలం కావడంతో దాహం తీర్చుకోవడానికి కొండ గొర్రె ఇటు వైపు వచ్చి వుంటుందని, కుక్కలు దాడి చేయడంతో మృతి చెందిందని, సామాన్యంగా ఇవి బయటకు రావని అన్నారు. కొండ గొర్రెను అటవీ ప్రాంతంలో కాల్చి వేసి రిపోర్టును పై అధికారులకు పంపుతామన్నారు. స్థానికులు మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో అడవి జంతువులకు సరైన నీటి వసతి లేకపోవడం వలన తరచుగా అడవి జంతువులు ఇటు వైపుగా వస్తున్నాయన్నారు. అధికారులు జంతువుల క్షేమం కొరకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

అజ్జమర్రి చెక్‌డ్యాంను సందర్శించిన ఇరిగేషన్ ఏఈ విక్రమ్

నవతెలంగాణ- చిలిపిచెడ్



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 8వ తేదీన నీటిపారు గల శాఖ ఆధ్వర్యంలో చెరువుల పండగ గ్రామాల నుంచి బోనాలు బతుకమ్మ ,మత్స్యకారుల ఊరేగింపు సహాపక్తి భోజనం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఇరిగేషన్ ఏఈ విక్రం అన్నారు. శుక్రవారం మండలంలోని అజ్జమర్రి చెక్కు డ్యామ్‌ను సర్పంచ్ పరశురాం రెడ్డి, ఇరిగేషన్ ఏఈ విక్రమ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏఈ విక్రమ్ మాట్లాడుతూ.. నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ఆదేశాల మేరకు చిలిపి చెడ్ మండలంలో అజ్జమర్రి, చిట్కుల్, ఫైజాబాద్, చండూర్ చెక్ డ్యాములు మంజూరు చేయించారు. తెలంగాణ ఏర్పడినందుకు ముందు ఇప్పుడు ఏ విధంగా ఉందో రైతులు పెద్ద ఎత్తున 8వ తేదీన అజ్జమర్రి చెక్ డ్యామ్ ను సందర్శించాలన్నారు.

ఎట్టకేలకు తెరుచుకున్న ఆగ్రో సేవా కేంద్రం

'నవతెలంగాణ' వార్తా కథనానికి స్పందన



నవతెలంగాణ-చిలిపిచేడ్

'రైతులకు అందుబాటులో లేని ఆగ్రో సేవా కేంద్రం' అనే శీర్షికతో 'నవ తెలంగాణ'లో శుక్రవారం ప్రచురితమైన వార్తా కథనానికి స్పందన లభించింది. శుక్రవారం నాడు చిలిపిచేడ్ వ్యవసాయ శాఖ ఏవో బాల్ రెడ్డి రైతు సేవా కేంద్రాన్ని తెరిపించారు. ఆగ్రో సేవా కేంద్రం ప్రారంభించడంతో మండల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కానీ ప్రస్తుతం వ్యవసాయానికి సంబంధించిన జీలుగు, జనుము విత్తనాలు లేకపోవడం పట్ల పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే జీలుగ, జనుము విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలని రైతులు కోరారు..

ఒకే రోజు నాలుగు ఇళ్లల్లో చోరీ

రూ.85వేల నగదుతోపాటు తులం బంగారం అపహరణ

నవతెలంగాణ-కొల్చారం

ఒకే రోజు నాలుగు ఇళ్లల్లో చోరీ జరిగిన సంఘటన కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తిమ్మయ్యగారి మొగులయ్య నివాస ఇళ్లతోపాటు మరో మూడు ఇళ్లల్లో చోరీ జరిగింది. ఇందులో భాగంగా మొగులయ్య ఇంట్లో రూ.85 వేల నగదుతోపాటు తులం బంగారం అపహరణ జరిగినట్లు తెలిపారు. అలాగే మిగతా ఇళ్లలో తాళాలు పగులగొట్టి చోరీకి యత్నించారు. విషయం తెలుసుకున్న కొల్చారం ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పరిస్థితిని సమీక్షించి ఎట్టకేలకు దొంగలను పట్టుకుంటామని తెలిపారు.

నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి


ఇఫ్కో డైరెక్టర్ యం. దేవేందర్ రెడ్డి

నవ తెలంగాణ-మెదక్ టౌన్



పండగ ఎల్లప్పుడు సీఎం సహా నిధి అందుబాటులో ఉంటుందని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి అన్నారు. మెదక్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 94 మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మంజూరు చేయించారని తెలిపారు. మంజూరైన రూ. 54,21,000/ ల విలువైన చెక్కులను ఇఫ్కో డైరెక్టర్ యం.దేవేందర్ రెడ్డి శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించడం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదన్నారు. పేద ప్రజల ఆరోగ్యాలకు సీఎంఆర్ఎఫ్ అందిస్తూ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. లబ్దిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెక్కులు తీసుకున్న లబ్దిదారులు బ్యాంకులో చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ముఖ్యమంత్రి కేసీఆర్, మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్, వసంత్ రాజ్, కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ ఉమర్, పాపన్నపేట్ మండలం రైతుబంధు అధ్యక్షులు గడిల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు శ్యామ్, వెంకట్, ఎంపీటీసీ ప్రభాకర్ నాయకులు రాగి అశోక్ లింగారెడ్డి, సాంబశివరావు, సంజీవరెడ్డి, సిద్దిరాం రెడ్డి, వెంకట్, నవీన్, పాల్గొన్నారు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం



నవ తెలంగాణ-మెదక్ టౌన్ : మెదక్ పట్టణంలోని పిట్లం చెరువులో గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యం అయింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మెదక్ పట్టణం శివారులోని పిట్లం చెరువులో తెలియని శవం లభ్యమైనట్లు తెలిపారు. ఆమె 30 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు ఉంటుందని, ఆమె ఎడమచేతిపై రుక్కవ్వ అని పచ్చబొట్టు ఉందని తెలిపారు. మృతదేహానికి సంబంధించిన వివరాలు తెలిస్తే 8712657913 ఫోన్ నంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు.

జిల్లా కోర్టు ఆవరణలో రాష్ట్ర అవతరణ వేడుక సంబరాలు

నవ తెలంగాణ-మెదక్ టౌన్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మెదక్ పట్టణంలోని జిల్లా న్యాయస్థానం వద్ద జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి లక్ష్మీ శారద మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఎగర వేశారు. అనంతరం న్యాయవాదులు, కోర్టు సిబంది అందరితో కలిసి జాతీయ మరియు తెలంగాణ రాష్ట్ర గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జితేందర్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి రీటా లాల్ చంద్, జూనియర్ సివిల్ జడ్జి కల్పన, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జెన్నారెడ్డి, న్యాయవాదులు షేక్ ఫజాల్ అహ్మద్, శ్రీనివాస్, పలువురు న్యాయవాదులతో పాటు కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

5న అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం

హాజరుకానున్న మంత్రి : జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవ తెలంగాణ-మెదక్ టౌన్

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామంత్రి హరీష్ రావు ఈ నెల 5న జిల్లాలో వివిధ ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపన కార్యక్రమాలలో పాల్గొననున్నారని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో మంత్రి రాక ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తూ ఈ నెల 5 న ఉదయం 8 గంటలకు ఏడుపాయల చేరుకొని అక్కడ నిర్మించిన యాగశాలను ప్రారంభిస్తారని తెలిపారు, అనంతరం 9 గంటలకు అక్కడే హరిత హోటల్ లో కొల్చారం జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తారన్నారని తెలిపారు. 9. 45 గంటలకు బాచారం గ్రామంలో నిర్మించిన రెండు పడకల గదుల ఇండ్ల సముదాయాన్ని ప్రారంభిస్తారని, 10. 45 గంటలకు పాపన్నపేటలో నిర్మించిన పశువైద్యశాల, సి.సి. రోడ్డు పనులు, 11. 45 గంటలకు రామతీర్థం గ్రామంలో నిర్మించిన రెండు పడకల ఇళ్ల సముదాయాలను ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విద్యుత్ విజయోత్సవం సమావేశంలో పాల్గొంటారని, మధ్యాహ్నం 2. 30 గంటలకు మహిళా సమాఖ్య భావన నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తారని, 3 గంటలకు డిసిసిబి బ్యాంకు భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు పి ఆర్ టి యు సమావేశంలో పాల్గొంటారని, 5 గంటలకు ముదిరాజ్ భవన నిర్మాణానికి శంఖు స్థాపన, అనంతరం బహిరంగ సభలో ప్రసంగిస్తారని అన్నారు. ఈ సందర్భంగా బాచారం, రామతీర్థంలోని రెండు పడకల ఇళ్ల సముదాయ ప్రాంతాలను క్లీనింగ్ చేయడంతో పాటు సభ వేదిక ఏర్పాట్లు చూడవలసినదిగా మైన్స్ సహాయ సంచాలకులు జయరాజ్‌కు సూచించారు. మహిళా సమాఖ్యా భవనం వద్ద సభ ఏర్పాట్లపై డిఆర్‌డిఓ కు, డిసిసిబి బ్యాంక్ ప్రారంభ ఏర్పాట్లపై డిసిఓ కు సూచించారు. ముదిరాజ్, పిఆర్ టీయూ కార్యక్రమాలను పర్యవేక్షించవలసినదిగా తహసీల్దార్‌కు కలెక్టర్ సూచించారు. అదే విధంగా వేయి మందితో విద్యుత్ దినోత్సవ కార్యక్రమ విజయవంతానికి తగు ఏర్పాట్లు చేయాలని విద్యుత్, డిఆర్ డిఓ, మెప్మా అధికారులకు సూచించారు.

జర్నలిస్ట్ చిత్రపటానికి నివాళులర్పించిన పాత్రికేయులు

నవతెలంగాణ- చేగుంట



ఎన్ టివి శ్రీనివాస్ అకాల మృతి పట్ల చేగుంట మండల కేంద్రం మెదక్ రోడ్ గాంధీ చౌరస్తా వద్ద శుక్రవారం దివంగత ఎన్టీవీ రిపోర్టర్ శ్రీనివాస్ చిత్రపటానికి చేగుంట జర్నలిస్టులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. శ్రీనివాస్ జర్నలిస్టుగా సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు చిట్టబోయిన రఘుపతి, అయితే రఘు రాములు, ఆది సురేందర్, గాండ్ల చలపతి, కాశ బోయిన సుధాకర్, కర్ణం గణేష్ రవికుమార్, దుర్గని మురళి, కౌండిన్య, కొమ్ము ఎల్లం, , మహేష్, ప్రశాంత్ తదితరులున్నారు.

ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవ సంబరాలు









నవతెలంగాణ-నర్సాపూర్ : నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌లో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సంబరాలు శుక్రవారం అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మండల పరిధిలోని గ్రామాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేయగా నర్సాపూర్ కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జ్ అనిత జాతీయ జెండాను ఎగురవేశారు .అదేవిధంగా ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాసులు, నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నహిముద్దీన్ , ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మార్టిన్ లూథర్, మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఆంజనేయులు, పోలీస్ స్టేషన్లో సీఐ షేక్ లాల్ మదర్, ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ పద్మ ,ఫారెస్ట్ కార్యాలయంలో ఎఫ్ఆర్ ఓ అంబర్ సింగ్, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ రాజు యాదవ్, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం గౌరీ శంకర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, బిజెపి కార్యాలయం వద్ద వాల్దాస్ మల్లేష్ గౌడ్, జాతీయ జెండాలను ఎగురవేశారు. వివిధ ప్రభుత్వశాఖల కార్యాలయాల్లో కళాశాలలో పాఠశాలల్లో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండల పరిధిలోని గ్రామాల్లో జాతీయ జెండాలను ఎగురవేసి ఈ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.

నవతెలంగాణ-చిలిపిచెడ్ : తెలంగాణ రాష్ట్ర ఏర్పడి తొమ్మిది ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ముసాదిక్, గ్రామపంచాయతీ వద్ద సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షురాలు సర్పంచ్ లక్ష్మీ దుర్గా రెడ్డి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ వినోద , పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై మహమ్మద్ గౌస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విఠల్, ఐకెపి ఆఫీస్ వద్ద ఏపీఎం ప్రేమలత, చిట్కుల్ రైతు వేదిక వద్ద ఏఈఓ రమ్య, చిలప్ చెడ్ కస్టర్డ్ రైతు వేదిక వద్ద ఏఈఓ భూపాల్, గ్రామ పంచాయతీల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు, జాతీయ జెండాను ఆవిష్కరించారు.

నవతెలంగాణ-నార్సింగి : తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలు నార్సింగి మండలం వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల పరిధి లోని అన్ని గ్రామాలలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దారు సత్యనారాయణ, ఎంపిడిఓ కార్యాలయం నందు ఎంపిపి సబితా రవీందర్, నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ నర్సింహులు, రైతు వేదిక లో మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి, నార్సింగి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ ఎర్రం అశోక్ గుప్తా, వ్యవసాయ సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ శంకర్ గౌడ్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం కే.అశోక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు లావణ్య జ్యోతి, ప్రాథమిక పాఠశాల లో ప్రిన్సిపల్ మేరీ జోన్స్, భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబులు జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, ప్రభుత్వ పాలనా తీరును ప్రశంసించారు. సమైక్య రాష్ట్రంగా ఉన్నప్పటి పరిస్థితుల పై ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాతి పరిస్థితుల పై విశేషంగా చర్చించారు.

నవతెలంగాణ-పాపన్నపేట : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలపైన జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో ఎంపీడీవో కార్యాలయం వద్దఎంపీపీ చందన, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ గంగా ప్రసాద్ వివిధ గ్రామాల్లో సర్పంచులు ఎంపీటీసీలు జాతీయ జెండాను ఆవిష్కరించి జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు.

సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం











నవతెలంగాణ-వెల్దుర్తి

తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాల వేళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఇచ్చింది మేమే తెచ్చింది మేమే అనే నినాదంతో ప్రజల్లోనికి వెళ్లేందుకు సన్నద్ధమైనట్లు కాంగ్రెస్ నాయకులన్నారు ఉత్సవాల సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అన్నాన్ని కొనియాడారు తెలంగాణ యువత విద్యార్థుల త్యాగాల ఫలితంగా ఏర్పాటయిందని మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ అన్నారు అనంతరం విలేకరుల సమావేశంలో రాష్ట్ర పిసిసి కార్యవర్గ సభ్యుడు ఆవుల రాజిరెడ్డి మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం తీయబోతుందన్నారు పేదలకు ఇండ్లు కట్టిస్తామన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తలారి మల్లేష్ పోతిరెడ్డి నంబూద్రి గుప్తా పిఏసిఎస్ డైరెక్టర్ కృష్ణ కో ఆప్షన్ యాదుల్ లక్ష్మీనారాయణ శ్రీనివాస్ కృష్ణతోపాటు మరి కొంతమంది ఉన్నారు. వెల్దుర్తి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. 30 సంవత్సరాల జర్నలిస్టుల కొనసాగి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ఎనలేని సేవలు అందించి అకాల మరణం చెందడం బాధాకరమన్నారు. వారికి మనశాంతిని కలిగించాలని కోరుతున్నామన్నారు

నవతెలంగాణ- చేగుంట

చేగుంట పట్టణ కేంద్రం మెదక్ రోడ్డు గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ శ్రేణులు తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం తెలంగాణ ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్ పార్టీ సోనీయ అమ్మని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ ఇచ్చిందని, స్వరాష్ట్ర ఫలాలు, సకల జనులకు అందాలంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, అప్పుడే ప్రజల బ్రతుకులు మారుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కాశ బోయిన శ్రీనివాస్, శంకర్ యాదవ్, లాలా గణేష్, గ్రామ అధ్యక్షుడు రమేష్, అరుణ్ కుమార్, కర్ణంపల్లి గ్రామ అధ్యక్షుడు చింతల లింగం, గ్యాదరి రాజు, బాలేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వస్తది బతుకులు మారుతాయి

తెలంగాణ రాష్ట్రంలో కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, ప్రజల బతుకులు మారతాయని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చేగుంట మండలం కేంద్రం మెదక్ రోడ్‌లో ఉన్న గాంధీ చౌరస్తా వద్ద బుధవారం గాంధీ విగ్రహానికి పూలమాలవేసి, సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం జాతీయ జెండాను ఎగరవేశారు. సోనియమ్మ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీ సోనీయ అమ్మని, రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా తెలంగాణ ఇచ్చిన సోనియమ్మను మర్చిపోయారని తెలిపారు. ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని, పేదల బతుకులు మారతాయని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, కాంగ్రెస్ పాలన అందరికీ ఆదర్శంగా నిలిచే పాలనగా చరిత్రల నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వడ్ల నవీన్, స్టాలిన్ నర్సింలు, ఆగం, ఫిషర్మెన్ వెంకటి, కొం డి శీను, అన్నమాంజనేయులు, బాల్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కుర్మ లక్ష్మి, ఫకీర్ నాయక్, మోహన్ నాయక్, తయ్యు బ్, వెంకటస్వామి, దౌల్తాబాద్ నాయకులు మద్దెల స్వామి, పడాల రాములు, కన్నా రెడ్డి, దశరథ్ రెడ్డి, బండారు లాలు, సంతోష్ ,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజక వర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీనివాస్ గౌడ్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ నష్ట పోతుందని తెలిసీ ఇచ్చిన మాట కోసం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని తెలంగాణను ప్రత్యేక రాష్టంగా ప్రకటించిన సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ రుణ పడి ఉంటుందన్నారు. ఈ సారి జరిగే సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి విజయం అందించి సోనియమ్మకు బహుమతి గా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్ గౌడ్ తో పాటు మెదక్ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కేశవులు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి అజయ్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు స్వామి, ఫిష్ కమిటీ చైర్మన్ సుధాకర్ శంకర్ నాయక్ రఫీక్, మల్కయ్య, నర్సంపల్లి పెంటయ్య, శ్రీనివాస్, కుమార్, సంకాపూర్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలు

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ ఆదేశాల మేరకు నార్సింగి టౌన్ అధ్యక్షుడు కుమ్మరి రవీందర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లాలా గణేష్, కే. శ్రీనివాస్, భీమగారి కిషన్, ఎండి ఖుర్షీద్ ఖాన్, రవీందర్, ఐరేని సాయి తేజ గౌడ్, శ్రీనివాస్ శంకర్ యాదవ్, గ్రామ అధ్యక్షుడు రమేష్, అరుణ్ కుమార్, కర్నాల్ పలి గ్రామ అధ్యక్షుడు చింతాకుల లింగం, యూత్ ప్రెసిడెంట్ గ్యాదరి రాజు, బాలేశ్,నాగరాజు, మహేష్ గౌడ్, ఇరప్ప నారాయణ, ఇమ్మడి స్వామి,ప్రభాకర్, అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్ జండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద లక్ష్మణ్ బాబు, మానవ వనరుల కార్యాలయం వద్ద జడ్పిటిసి శ్రీనివాస్, వ్యవసాయ కార్యాలయం ఏవో హరి ప్రసాద్, ఐకెపి కార్యాలయం వద్ద మండల అధ్యక్షురాలు సునీత, రైతు వేదిక వద్ద ఏఈఓ శోభ, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద కార్యదర్శి మధురిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద అనిల్ కుమార్, చేగుంట పిఎసిఎస్ సొసైటీ వద్ద చైర్మన్ కుమ్మరి రాములు, అలాగే వివిధ కార్యాలయాల వద్ద, మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.

సొసైటీ కేంద్రానికి వడ్లు వాపస్

ఆర్డీవో శ్రీనివాస్ ఆదేశాలు బేఖాతర్
మహమ్మద్ నగర్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డికి అవమానం



నవతెలంగాణ-కౌడిపల్లి : మహమ్మద్ నగర్ సొసైటీ కేంద్రం నుంచి పంపించిన వడ్లు మూడు రోజులకు మళ్లీ కేంద్రానికి తిరిగి వచ్చాయి. శుక్రవారం మండల పరిధిలోని మమ్మద్ నగర్ సొసైటీ కేంద్రం నుంచి గత మూడు రోజుల క్రితం నర్సాపూర్ ఆర్డీవో శ్రీనివాసులు ఆదేశాల మేరకు సొసైటీకి లారీని పంపించారు. మహమ్మద్‌నగర్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి గ్రామంలోని లారీ తిరిగి రావడంతో రైతులు అసహనానికి గురయ్యారు. లారీలో మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన రైతులు బాలకృష్ణ గౌడ్, గాండ్ల నర్సింలు, లింగం, 477 బస్తాలను గత మూడు రోజుల క్రితం తూకం వేసి లారీలో రెడ్డిపల్లి గోదాంకు పంపించగా అక్కడ దించుకోకుండా బ్రాహ్మణపల్లి గోదాంకి వెళ్లాలని అక్కడి అధికారులు చెప్పగా అక్కడ కూడా వడ్లను తీసుకోకపోవడంతో లారీ డ్రైవర్ విసుగుచెంది. సొసైటీ అధికారులతో వాగ్వాదానికి దిగి మీ వడ్లు మీరు ఖాళీ చేసుకోవాలంటూ మళ్లీ మహమ్మద్ నగర్ సొసైటీకి తీసుకొచ్చి వడ్ల బస్తాలను ఖాళీ చేయించి వెళ్ళిపోయారు. సొసైటీ అధికారులు రైతులకు సమాచారం ఇవ్వడంతో వారు ఆశ్చర్యానికి గురయ్యారు. జిల్లా అధికారి ఆర్డిఓ శ్రీనివాసులు పంపించిన లారీ మళ్లీ రావడం లేదని సొసైటీ అధికారులతో రైతులు వాగ్వాదానికి గురయ్యారు. నాయకులు అధికారులు రైతులను పట్టించుకునే వారే లేరంటూ రైతులు కంటతడి పెట్టారు. ఇప్పటికైనా తమ వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేయాలంటూ రైతులు డిమాండ్ చేశారు.

ఘనంగా ఆవిర్భావ వేడుకలు

నవ తెలంగాణ-మెదక్ టౌన్

జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చైర్మన్ చంద్రపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, కమిషనర్ జానకిరామ్ సాగర్, కౌన్సిలర్లు బట్టి లలిత, కృష్ణారెడ్డి, సమయొద్దిన్, రాజలింగం, సుంకయ్య, కోషన్స్ సభ్యులు గంగాధర్, ఒమర్, అధికారులు మహేష్, చంద్రమోహన్, రమేష్, సునీత పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో..

మెదక్ పట్టణంలోని జిల్లా గ్రంథాలయంలో సంస్థ జిల్లా అధ్యక్షులు చంద్రబాబు జాతీయ జెండాను ఎగరవేశార మంత్రం విద్యార్థులకు సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టారు పోటీ పరీక్ష సందర్భంగా అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మాట్లాడారు ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి వంశీకృష్ణ నా సిబ్బంది నరేష్ నరేందర్ రెడ్డి శంకర్ మమత శీను మహేష్ తదితరులు ఉన్నారు.

రైతు దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవ తెలంగాణ-మెదక్ టౌన్



రైతు దినోత్సవం కార్యక్రమం విజయవంతానికి ప్రజాప్రతినిధులు, గ్రామ, మండల స్థాయి అధికారులు సమిష్టి భాగస్వామ్యంతో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా కోరారు. శనివారం జరగబోయే రైతు దినోత్సవ కార్యక్రమానికి ఒక్కో రైతు వేదిక క్లస్టర్‌లో నాలుగు, ఐదు గ్రామ పంచాయితీలు ఉంటాయని, ప్రతి గ్రామ పంచాయతీ నుంచి సభకు రైతులు అందంగా అలంకరించిన ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ల ద్వారా ర్యాలీగా దాదాపు ఒకే సమయానికి చేరుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఉదయం దూరాన్ని బట్టి ఉదయం 6 గంటల నుండే బయలు దేరి 10 గంటల వరకు సభాస్థలికి చేరుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. వెంటనే రైతులకు, రైతు బందు సమితి సభలకు, ప్రజా ప్రతినిధులకు సమాచారం చేరేలా టామ్ టామ్ వేయాలని అన్నారు. వేడిమి ఎక్కువగా ఉన్నందున వేయి మంది కూర్చునే విధంగా షామియానా, కుర్చీలు, మంచి నీరు ఏర్పాటు చేయాలని అన్నారు. సభలో వ్యవసాయ విస్తరణాధికారి ప్రోగ్రెస్ కార్డు చదవాలని, నాడు-నేడు ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని, కరపత్రాలు ఆవిష్కరించి పంపిణి చేయాలన్నారు. వంట చేసే ప్రాంతం శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. భోజనాల వద్ద ఇబ్బందులు తలెత్తకుండా 7 కౌంటర్లు ఏర్పాటు చేయాలని, ఎవ్వరికి తక్కువ పడకుండా అందరికి అందేలా వెజ్, నాన్-వెజ్ ఏర్పాటు చేయాలన్నారు. శాసనసభ్యుల ఆధర్యంలో జరిగే కార్యక్రమాలలో నియోజక వర్గ అధికారులు పాల్గొంటారని తెలిపారు. సి.ఎస్. ఆదేశాల మేరకు లైటింగ్, మీటింగ్, లంచ్, కార్యక్రమాలనంతటిని డాక్యుమెంటేషన్ చేస్తున్నామన్నారు.ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్, జిల్లా వ్యవసాయాధికారి ఆశా కుమారి, మండల ప్రత్యేకాధికారులు, జిల్లా, మండల స్థాయి అధికారులు, ఆర్డీ.ఓ.లు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఎపిఎం లు, వ్యవసాయాధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ



శనివారం 03 జూన్ 2023

నేడు రైతు వేదికల్లో ఉత్సవాలు

నవతెలంగాణ-నంగునూరు

నేడు నంగునూరు మండల పరిధిలోని ఎనిమిది క్లస్టర్ రైతు వేదికల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి గీతా గౌడ్ తెలిపారు. నంగునూరు మండలంలోని నంగునూరు, పాలమాకుల, గట్ల మల్యాల, ఖాతా, నర్మెట, వెంకటాపూర్, అంక్షాపూర్, బద్దిపడగ గ్రామ రైతు వేదికల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. నంగునూరు మండలంలోని అన్ని రైతు వేదికల్లో క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులతో సమావేశం నిర్వహిస్తామన్నారు. వ్యవసాయ రంగంలో సాధించిన అనేక విజయాలు, సాగునీరు, రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరెంటు తదితర పథకాల లబ్ధిని వేడుకగా నిర్వహించడం జరుగుతుందన్నారు. తదుపరి ప్రజా ప్రతినిధులు, రైతులకు భోజనాలు ఏర్పాటు చేయడమైందన్నారు. అన్ని క్లస్టర్ పరిధిలోని రైతులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

బీఆర్ఎస్‌లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న యువతరం

నవతెలంగాణ-తొగుట

నాడు తెలంగాణ ఉద్యమంలో నేడు బీఆర్ఎస్ పార్టీలో యువతరం క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బండారు పల్లి, ఎల్లారెడ్డి పేట గ్రామాల్లో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ యూత్, విద్యార్థి, సోషల్ మీడియా కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జీడిపల్లి రాంరెడ్డి మాట్లాడుతూ 9 ఏండ్లలో సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశం అబ్బుర పోయే విధంగా ప్రగతి సాధించిందన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఎంపీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బండారు పల్లిలో యూత్, విద్యార్థి, సోషల్ మీడియా అధ్యక్షులుగా కోల శ్రీనివాస్ గౌడ్, కోల కృష్ణమూర్తి, నీల స్వామిలు, ఎల్లారెడ్డి పేటలో కనికి ప్రవీణ్, షాహి ద్ ఇబ్రహీం,మన్నె బాలరాజు లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్య క్షులు సిరినేని గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ వేల్పుల స్వామి,నాయకులు కుంభం రఘోత్తమ్ రెడ్డి,బుర్ర నర్సింలు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకట్ గౌడ్,దాసరి పర్శరాములు,పరమేశ్వర్ రెడ్డి,యూత్ నాయకులు సురేష్ గౌడ్, అనిల్, రమేష్ గౌడ్, కొల శ్రీకాంత్ గౌడ్, ఎం రమేష్ గౌడ్, నిఖిల్ రెడ్డి, కృష్ణ, భాస్కర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలలో తెలంగాణ తల్లి విగ్రహానికి నీరాజనం పలికే తీరు ఇదేనా?



నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుతుంటే తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిలించే విధంగా ఆరోజు చేర్యాల పట్టణ కేంద్రంలో నెలకొల్పబడిన తెలంగాణ తల్లి విగ్రహానికి ఉత్సవాల సందర్భంగా కనీసం శుద్ధికరణ, అలంకరణ జరగలేదు. కనీసం పూలదండ వేసే దిక్కులేదు.అమరవీరుల త్యాగాల వల్ల తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని కొనియాడుతున్నాం కాని తెలంగాణ తల్లి విగ్రహం పక్కనే ఉన్న అమరవీరుల స్థూపానికి కనీసం నివాళులర్పించక పోవడం పట్ల చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారులు పెదవి విరుస్తున్నారు.

రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

తెలంగాణ రైతు దినోత్సవాన్ని రైతు వేదికల్లోఘనంగా నిర్వహించాలని దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి తెలిపారు.శుక్రవారం మండలంలోని 10 రైతు వేదిక క్లస్టర్లలో రైతులతో నిర్వహించే వివిధ కార్యక్రమాలకు ఏఎంసీ చైర్పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ షేర్ల కైలాష్‌తో కలిసి చిట్టాపూర్ ,పోతారెడ్డిపేట రైతు వేదికలను శనివారం సందర్శించారు. అనంతరం రైతు దినోత్సవ ఏర్పాట్లపై అధికారులకు, సర్పంచులకు , నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రైతు వేదికల ప్రాంగణాల్లోనూ , ప్రాంగణాల బయట వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలపై పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచులు పోతనక రాజయ్య, శంకరయ్య, ఎంపీటీసీ చంద్రసాగర్, మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్, ఎంపీడీవో భాస్కర శర్మ, ఏనగుర్తి సర్పంచ్ గుండా శంకర్, వ్యవసాయ విస్తారణ అధికారి ప్రవీణ్ కుమార్, ఇతర సిబ్బంది ఉన్నారు.5

కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం పెద్దతండ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ మాలోతు లక్ష్మీ బీలు నాయక్, జడ్పీటిసి భూక్యమంగా శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని పేద ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ సక్రు నాయక్, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ కవితా తిరుపతి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెసరి సాంబరాజు, ఎంపీటీసీ శ్రీనివాస్, కంటి వెలుగు ప్రత్యేక అధికారి రాగి వినిత, ఏఎన్ఎం సుజాత యూజాదు పాషా, అంగన్వాడీ టీచర్ బానోతు సుశీల, ఆశా శ్యామల పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి





అడిషనల్ కలెక్టర్ ముజామిల్ ఖాన్

నవ తెలంగాణ కొండపాక

జిల్లా అభివృద్ధిలో అధికారులు భాగస్వాములు కావాలని జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్ పిలుపునిచ్చారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులద్దేశించి మాట్లాడుతూ దేశానికి ఆదర్శంగా నిలిచేలా సిద్దిపేట జిల్లాలో అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్ఓ లక్ష్మి కిరణ్, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, కలెక్టరేట్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ మద్దూరు: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మద్దూరు . దూల్మిట్ట మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి మద్దూరు. దూల్మిట్ట తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ భూపతి, గోపాల్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై నారాయణ గౌడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రజిత, వెటర్నరీ ఆసుపత్రిలో డాక్టర్ హరికృష్ణ, పిఏసిఎస్ క్యాష్ కౌంటర్ లో చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేక సంతోష్ కుమార్, దూల్మిట్ట బి ఆర్ ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ఉపాధ్యక్షుడు ఇమ్మడి సంజీవరెడ్డి, విద్యుత్ కార్యాలయంలో ఏ ఈ లు సుధీర్ బాబు, శ్రీనివాస్ రావు, రైతు వేదికలో ఏవో రామకృష్ణ, లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్ సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎస్ఐలు జగదీశ్వర్, విజయ్ కుమార్, ఎంపీ ఓ కాజా మొయినుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ బొల్లి యాదగిరి, ఆర్ ఐ రమేష్, జూనియర్ అసిస్టెంట్ సందీప్, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

నవతెలంగాణ-నంగునూరు: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. నంగునూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ చౌడుచెర్ల మమతా జయపాల్ రెడ్డి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల వనరుల కేంద్రం వద్ద తగిరెడ్డి దేశిరెడ్డి,తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, ప్రాథమిక సహకార సంఘం వద్ద సొసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్,గ్రంథాలయం వద్ద లైబ్రేరియన్ ఉమాపతి, మండల పరిషత్తు కార్యాలయం వద్ద ఎంపీపీ జాప అరుణాదేవి,ఐకేపీ కార్యాలయం ఎదుట మహిళా సమైక్య అధ్యక్షురాలు ఎస్.పద్మ, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ దిలీప్ నాయక్ లు జాతీయ జెండాను ఎగురవేశారు. దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ దేవులపల్లి యాదగిరి, రాజగోపాల్ పేట ఎస్ఐ రాజు గౌడ్, ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్, ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు గుడికందుల పద్మ, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా మండల కేంద్రంలో పోలీసు స్టేషన్‌లో ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి, ఇంచార్జ్ తహసీల్దార్ మహమ్మద్ జహీర్, పిహెచ్సిలో డాక్టర్ రాధ కిషన్,సర్పంచ్‌లు, ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్‌లు, డైరెక్టర్‌లు,వార్డు సభ్యులు, వివిధ పార్టీల అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: దేశానికి పట్టుకొమ్మలు పల్లె సీమలని ఆనాడు మహాత్మా గాంధీ చెప్పిన నినాదాన్ని నేడు సీఎం కేసీఆర్ నిజం చేస్తున్నారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సర్పంచ్ పాత్కుల లీలాదేవి, ఎంపీటీసీ నర్సింలు, గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్యలతో కలిసి పాల్గొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షుడు బండారు స్వామి గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ సుతారి రాములు,యూత్ అధ్యక్షుడు ఎంగలి రాజు, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజ్జనమైన నవీన్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు రేపాక రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని సందర్భంగా శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద చైర్మన్ దోమల కొమరయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి పి.శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్‌లు, హమలిస్, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్ : దుబ్బాక మండలంలోని పద్మనాభునిపల్లి గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహాత్మాగాంధీ, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి 9 వసంతాలు పూర్తై 10 ఏటాలో అడుగుపెడుతున్న సందర్భంగా గ్రామ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం గ్రామంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు. కార్యక్రమంలో విజయభాస్కర్, ముక్కపల్లికనకయ్య, సెక్రటరీ స్వామి, టెక్నీకల్ అసిస్టెంట్ భాస్కర్, ఐకేపీ సిబ్బంది ,బీఆర్ఎస్ నాయకులు శేఖర్, పరమేష్, మహేందర్, యాదగిరి ,ప్రిన్సిపాల్ జానకి రామ్ తదితరులు ఉన్నారు

నవతెలంగాణ-ములుగు: మండల పరిధిలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఎంపీపీ లావణ్య అంజన్న గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంపీపీ లావణ్య అంజన్న గౌడ్, జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వంటిమామిడి ఏఎంసీ చైర్మన్ జహంగీర్ డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషా, వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ భూపాల్ రెడ్డి, ఎంపిటిసిలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-వర్గల్: తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్నటువంటి రైతువేదికల్లో దశాబ్ది ఉత్సవాలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. గౌరారం, వర్గల్ , మజీద్‌పల్లి, నాచారం,తునికి ఖల్సా, రైతువేదికల ఆవరణలో వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలను సాగునీరు, రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరెంటు తదితర పథకాల లబ్ధిని వేడుకగా నిర్వహించారు.

నవతెలంగాణ-ములుగు: మండల పరిధిలోని ములుగు రక్షక బట నిలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం ఎస్సై రంగకృష్ణ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

నవతెలంగాణ-ములుగు: మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో జెడ్పిటిసి జయమ్మ అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వాళ్లను ఘనంగా నిర్వహించారు అనంతరం జడ్పిటిసి జయం అర్జున్ గౌడ్, జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు ఆమె మాట్లాడుతూ పదేళ్లలో కెసిఆర్ తెలంగాణను 100 సంవత్సరాల ముందుకు తీసుకెళ్లారని ఆమె కొనియాడారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిహెచ్ ఎల్లమ్మ సెక్రటరీ గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ములుగు: శ్రీ కొండా లక్ష్మణ్ విశ్వవిద్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉపకులపతి నీరజ ప్రభాకర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమములో బి. నీరజ ప్రభాకర్, వైస్ ఛాన్సలర్, యూనివర్సిటీ అధికారులు డాక్టర్ భగవాన్, రిజిస్టర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఏ. కిరణ్ కుమార్, డాక్టర్ నటరాజన్ సినివాసన్, నాగేశ్వరరావు రెడ్డి , భోదన, భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ - చిన్నకోడూరు: తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేండ్లు పూర్తయి పదో సంవత్సరంలోకి అడుగిడుతున్న వేళ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంతో పాటు దశాబ్ది ఉత్సవాలను పండుగలా రాష్ట్రంలో నేటి నుంచి ఈనెల 22వ తేదీ వరకు ఆయా శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించనున్నట్లు చిన్నకోడూరు ఎంపిపి కూర మాణిక్యరెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు చిన్నకోడూరు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, ఎంపిపి ఉపాధ్యక్షులు పాపయ్య, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ సోమిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఉమేష్ చంద్ర, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యురాలు శారద, కో ఆప్షన్ మెంబర్ సాదక్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ రాయపోల్: అమర వీరుల త్యాగఫలం సీఎం కేసీఆర్ ఉద్యమ పోరాటాల ద్వారానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా రాష్ట్ర దశాబ్ది



























వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాయపోల్ మండలంలో జాతీయ జెండా ఎగురవేసి రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రాయపోల్ మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ షేక్ మహబూబ్, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఉమారాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. మహేరాజ్, ఐకెపి కార్యాలయంలో మండల సమాఖ్య కార్యదర్శి అర్చన, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్, కేజీబీవీ పాఠశాలలో ఎస్వో సుగంధ లత, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మౌనిక రాజి రెడ్డి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు జాతీయ జెండాలను ఎగురవేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, ఏపీఎం దుర్గాప్రసాద్, సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, ఎంపీవో లక్ష్మీనారాయణ, సీసీలు కిష్టయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎంఆర్ఓ ఎండి.సలీంమియా, ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే రఘునందన్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. డిటి సందీప్, ఆర్ఐ నరసింహారెడ్డి,సిబ్బంది ప్రవీణ్, సతీష్, తిక్కన్న పలువురు పాల్గొన్నారు. దుబ్బాక పురపాలిక కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి ఆవిష్కరించారు.వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణబాలకృష్ణ గౌడ్,కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని దుబ్బాకలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో భాస్కర శర్మ,ఎంపిఓ నరేందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ అస్క రవి, ఎంపిటిసిలు,సిబ్బంది,పాల్గొన్నారు.

నవ తెలంగాణ - దౌల్తాబాద్: మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దశాబ్ది తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దండి సుజాత, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గంగాధరి సంధ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్ పర్సన్ ఇప్ప లక్ష్మి , వెలుగు సమాఖ్య మహిళా భవనంలో ఏపీఎం ఆస కిషన్ జాతీయ జెండా ఆవిష్కరించారు.







అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం









నవతెలంగాణ-తొగుట : అమరుల ప్రాణ త్యాగాలను చూసి చలించిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కళను సాకారం చేశారని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యువకుల ఆత్మ బలిదానాలకు చలించి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిందన్నారు. అమరుల త్యాగం ద్వారా ఏర్పాటు అయిన రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయిందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో కుటుంబ పాలనను తరిమి కొట్టడానికి ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కం స్వామి, నాయకులు నరేందర్ రెడ్డి,శ్రీనాకర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి,భూపాల్ రెడ్డి,కృష్ణ, యాదగిరి, తిరుపతి, లక్ష్మి, ఉప్పలయ్య, అశోక్ బాబు, అనిల్, తిరుపతి, నర్సింలు, బాలమల్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దౌల్తాబాద్: దశాబ్దాల తెలంగాణ ప్రజల అలుపెరగని పోరాటాన్ని యువకుల, విద్యార్థుల త్యాగాలను కాంగ్రెస్ పార్టీ గుర్తించి రాజకీయాలు పక్కన పెట్టి ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక తెలంగాణను ఏర్పాటు చేసిందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని దౌల్తాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు సబ్బండ వర్గాలన్నీ తెలంగాణ కోసం చేసిన పోరాట ఫలితాన్ని ఒక్క కేసీఆర్ కుటుంబం మాత్రమే అనుభవిస్తుందన్నారు. తెలంగాణ ఏర్పడగానే ఎన్నికలు వచ్చాయి. తెలంగాణ కోసం పోరాటం చేశామని చెప్పుకున్న పెద్దమనిషి మొదట్లోనే మోసానికి తెరలేపారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దశరథ్ రెడ్డి, పడాల రాములు, ఆది వేణుగోపాల్,బండారు లాలు,మద్దెల స్వామి, భద్రయ్య,తలారి మహేష్,పడాల మల్లేశం, దాకోల ఆంజనేయులు గౌడ్, బ్యాగారి రాజు, పంజా రమేష్, యాదగిరి, యాదవరెడ్డి, మల్లారెడ్డి, గొల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-గజ్వేల్ : గజ్వేల్‌లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ డెలిగేట్ సభ్యులు మాదాడి జస్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి, సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాది ప్రజల తెలంగాణ ప్రజల చిరకాల కోరిక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీని తెలంగాణ రాష్ట్రం మరువదని, వేల మంది యువకుల బలిదానాలతో చెల్లించి పోయిన సోనియాగాంధీ, కాంగ్రెస్ పార్టీ రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి నష్టం వాటిల్లినా తెలంగాణ ప్రజల చిరకాల కోరికను స్వరాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి వారికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మమత రెడ్డి మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బర్గుపల్లి కృష్ణ రెడ్డి, డచరం వెంకట్ రెడ్డి, అస్గర్, నాగరాజు నార్సంపల్లీ, సమీర్, వలపు నర్సింలు, అక్కరం ప్రభాకర్, భాను, ప్రశాంత్, ప్రకాష్, ముత్రస్పల్లీ యదన్న, తదితరులు పాల్గొన్నా రు.

నర్సారెడ్డి ఆధ్వర్యంలో ..

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సారెడ్డి వర్గీయుల సభ్యులు నాయిని యాదగిరి ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నక్క రాములు. వహీద్. మల్లారెడ్డి. గుంటుక శ్రీనివాస్. యాదయ్య మల్లేశం పాల్గొన్నారు.

నవ తెలంగాణ-గజ్వేల్ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గజ్వేల్‌లోని ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద దివంగత నేత స్వర్గీయ ఇందిరా గాంధీ విగ్రహానికి గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దూరి మల్లారెడ్డి ఆధ్వర్యంలో పూలమాల వేసి, తెలంగాణ రాష్ట్ర ప్రధాయిని సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి , బీసీ సెల్ జిల్లా నాయకులు గుంటుకు శ్రీనివాస్, పట్టణ ప్రధన కార్యదర్శి నక్క రాములు గౌడ్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నేత నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నే కృపానందం, పట్టణ ఉపా అధ్యక్షులు బగమ్మొల్ల మల్లేశం, అయిల మహేందర్, తుప్పతి అంజి యాదవ్,సీనియర్ నాయకులు మహంకాళి చంద్రం, జూపల్లి లక్ష్మణ్, మండల సెల్ అధ్యక్షులు బుడిగే యాదగిరి, శివులు, సుధీర్ రెడ్డి,కాళ్ళ సాయి, వహీద్, బాబా, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి కొమురవెల్లి ప్రసాదం అందజేత

నవతెలంగాణ-నంగునూరు

నేడు మంత్రి తన్నీరు హరీశ్ పుట్టినరోజు సందర్భంగా ముందస్తుగా కొమురెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. ప్రసాదంను మంత్రికి శుక్రవారం అందజేశారు. కురుమ, యాదవ సంఘం నాయకులు, ఎంపీటీసీ బెదురు తిరుపతి తదితరులు మంత్రికు పుట్టినరోజు రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



నవతెలంగాణ-దౌల్తాబాద్

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. దౌల్తాబాద్ మండలం మహమ్మద్ షాపూర్ గ్రామానికి చెందిన కావేటి రవీందర్ (50) మే 20న తిరుమలాపూర్ నుండి మహమ్మద్ షాపూర్ ద్విచక్ర వాహనంపై వెళుతున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు తిరుమలాపూర్ పటేల్ చెరువు సమీపంలో కింద పడిపోయాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనం ద్వారా సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం అర్ధ రాత్రి మృతి చెందినట్లు ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు. మృతిని తమ్ముడి కుమారుడు మహేష్ శుక్రవారం ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేడు మండలంలో రైతు దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు మండలంలోని రైతు వేదికలో రైతు దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్టు ఏఈఓ రేణుకా శ్రీ శుక్రవారం తెలిపారు. ఆయా రైతు వేదికల క్లస్టర్ గ్రామాల పరిధిలోని రైతలు, ప్రజాప్రతినిధులు, రైతు సమన్వయ సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని దాచారం క్లస్టర్ ఏఈఓ కోరారు.



ప్రజలను మభ్యపెట్టేందుకే దశాబ్ది ఉత్సవాలు..

నవతెలంగాణ-బెజ్జంకి

రాబోయే ఎన్నికల్లో మరోసారి రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టేందుకే దశాబ్దాల ఉత్సవాల పేరిట సరికొత్త నాటకానికి సీఎం కేసీఆర్ తెరలేపారని కాంగ్రెస్ పార్టీ మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జీ కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. శుక్రవారం మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కవ్వంపల్లి సత్యనారాయణ స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా కవ్వంపల్లి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం రాష్ట్ర ప్రజలంధించిన అధికారాన్ని చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రజాధనాన్ని వృథా చేసి దశాబ్దాల కాలం పాటు తరగని ఆస్తులను బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కూటగట్టుకున్నారని ఆరోపించారు. ఉద్యమ పార్టీగా ఆవిర్భవించిన టీఆర్ఎస్ పార్టీ దశాబ్దకాలం పాటు అధికారం కోసమే పాటుపడిందని.. రాష్ట్ర ప్రజలకు చేసిందేమిలేదని ఎద్దేవా చేశారు. మిగులు రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం నేడు అప్పుల కుప్పల రాష్ట్రంగా పేరుగాంచిదన్నారు. మరో సారి రాష్ట్రంలో అధికారం కోసం దశాబ్ద ఉత్సవాల పేరునా సుమారు 200 కోట్ల ప్రజాధనాన్ని సీఎం కేసీఆర్ దుర్వినియోగం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు, అమరుల త్యాగాల మీద అధికారం చేపట్టి వారినే విస్మరించిన ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వానిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ద ఉత్సవాల రోజుల్లో ప్రతి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టీఆర్ఎస్ నుండి బీఆర్ఎస్ పార్టీగా పేరు మార్చిన విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠ చెబుతారన్నారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహనికి కాంగ్రెస్ శ్రేణులు పూలమాలలు వేసి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సంధర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.నాయకులు పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, శానగొండ శ్రావణ్,మాంకాళి ప్రవీణ్,ఒగ్గు దామోదర్,డీవీ రావు,మానాల రవి,అయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే కంటి వెలుగు

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



రూపాయి ఖర్చు లేకుండా ఇంటి వద్దకే కంటి వెలుగు పథకాన్ని కేసీఆర్ ప్రవేశపెట్టారని ఎంపీపీ శ్రీదేవి చంద్రరావు, జెడ్పిటిసి శ్రీహరి గౌడ్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండలం పరిధిలోని సీతారాంపల్లి గ్రామంలో సర్పంచ్ ఎల్లవ్వ తో కలిసి రెండవ విడత ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి సమస్య నివారించడానికి దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచితంగా కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టారని ప్రజల ఆరోగ్యమే కేసీఆర్ లక్ష్యమన్నారు. రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా మన ఇంటి వద్దకే వచ్చి కంటి పరీక్షలు చేసి అవసరమైతే ఆపరేషన్లకు కూడా ఉచితంగానే చేస్తారని అన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యాదయ్య, పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, ఆశా వర్కర్ యశోద, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రత్నాకర్, నాయకులు రాంరెడ్డి, స్వామి ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభి వృద్ధి జరుగుతుందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సోనియా గాంధీ చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సాధించుకున్న తెలంగాణ లో పేద ప్రజలకు న్యాయం జరగలేదన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వస్తే పేద ప్రజల పక్షాన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కేడం లింగమూర్తి , మండలాధ్యక్షుడు చందు, వెన్నరాజు పాల్గొన్నారు.

తెలంగాణ సంపదను దోచుకుంటున్న కేసీఆర్

నవతెలంగాణ-దుబ్బాక



తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించే కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని.. నేడు తెలంగాణ సంపదను కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు దోచుకుంటున్నారని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. ప్రజల ఆకాంక్ష ఏమాత్రం నెరవేరలేదని, తెలంగాణ రాష్ట్రం 2014లో ఎలా ఉందో ప్రస్తుతం అలాగే ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో దుబ్బాక కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. కాంగ్రెస్ సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, మండల ఇన్చార్జి కొంగరి రవి, యూత్ అధ్యక్షుడు ఆకుల భరత్, సీనియర్ నాయకులు శ్రీరామ్ నరేందర్, మట్ట కిషన్ రెడ్డి,మంద శ్రీనివాస్,ఇస్తారిగల్ల మల్లేశం, బాస మధు, కర్ణంపల్లి రమేష్, డిపి రాములు, తోట్ల చంద్రం, అనిల్, పలువురు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని ఖాతా గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గుడ్డి నర్సవ్వ(70) గురువారం రాత్రి అనారోగ్యంతో బాదపడుతూ మరణించింది. పేద కుటుంబ పరిస్థితి గురించి రాష్ట్ర ఆయిల్ ఫామ్ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి ద్వారా మంత్రి హరీశ్ రావు దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం మృతురాలు కుటుంబాన్ని సర్పంచ్ చల్ల దశమంతా రెడ్డి, ఉప సర్పంచ్ వాణి ప్రసాద్ పరామర్శించారు. తక్షణ సాయంగా ఐదు వేల రుపాయాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు ఎర్ర గణేష్, మాజీ సర్పంచ్ ఆరెపల్లి రాములు, బీఆర్ఎస్ నాయకులు గుడ్డి శ్రీను, కట్కూరి యాదయ్య పరమేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, మహాదేవ్, రామచంద్రం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ

నవతెలంగాణ-కొండపాక



మండల పరిధిలోని మెదినిపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ మెయిన్ రోడ్డు వద్ద ఉన్న బస్టాండ్ వద్ద భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూరుగు యాదగిరి, గ్రామ సర్పంచ్ దశరథం ఉపసర్పంచ్ నాగరాజు, ఎంపిటిసి ప్రణవి శ్రీనివాస్ రెడ్డి బోయిని రాములు , మాజీ సర్పంచ్ విరుపాక లావణ్య రమేష్ రెడ్డి, గ్రామ సెక్రెటరీ, అగ్రికల్చర్ అసిస్టెంట్ ఏవో గ్రామ సంఘం సభ్యులు సాగర్ దాసరి స్వామి, స్వామి సంఘ కరుణాకర్ , మహేందర్, అనిల్, దాసరి శేఖర్, పిష్కే ఆంజనేయులు ,బాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-కొండపాక

రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన కొండపాకలో తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీపీ సుగుణ దుర్గయ్య, కుకునూరు పల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సర్పంచ్ జయంతి నరేందర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముందు వైస్ ఛైర్మన్ అమరేందర్, ఆయా గ్రామ పంచాయతీల ముందు సర్పంచులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉప సర్పంచ్లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు



ములుగు : మండల పరిధిలోని మామిడల గ్రామంలో సర్పంచ్ నాగరాణి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సర్పంచ్ నాగరాణి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చి 10 సంవత్సరాలు అవుతుందని తెలంగాణ అభివృద్ధిలో ఇంకా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రాజు, వార్డు మెంబర్లు పొట్ట విజయతదితరులు పాల్గొన్నారు.



దుబ్బాక : దుబ్బాక పురపాలిక కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఏఎంసీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏఎంసీ డైరెక్టర్లు నల్ల శ్రీనివాస్,బోడోల్ల దేవరాజ్,మహమ్మద్ ఖలీల్, ఆఫీసు సిబ్బంది గణేష్, పలువురు పాల్గొన్నారు.



అక్కన్నపేట : తాహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సంజీవ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మాలోతు లక్ష్మి బీలు నాయక్, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు పెసరి సాంబరాజు, గ్రామపం చాయతీలో సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి జెండా ఆవిష్కరించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెసరి సాంబరాజు, అక్కన్నపేట మండల సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసర్ల అశోక్ బాబు, మండల రైతు కోఆర్డినేటర్ కందుల రామ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నక్కరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు యాస శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ గుండేటి సారయ్య, యూత్ అధ్యక్షులు చిట్యాల సంపత్, సదయ్య, బాలయ్య, అంకుష్, సత్యనారాయణ గౌడ్, ఎల్లయ్య, సంజీవరెడ్డి, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.